# GOVT. COLLEGE FOR WOMEN (A)
# GUNTUR, A.P.


## LITERARY FORUM

A Platform for Nurturing and Showcasing Literary Talent

# LaLit

YEAR: 2024 Quarter: 2 (April-June) Vol: 2 ISSUE: 6

















धर्म एव हतो हन्ति धर्मो रक्षति रक्षितः। तस्माद्धर्मो न हन्तव्यो मा नो धर्मो हतोऽवधीत्॥

# LaLit

(Language & Literature : The e - Magazine)


## EDITORIAL BOARD

### CHAIR PERSON

DR. V.R. JYOTSNA KUMARI (Principal)

**Magazine Committee Convenor**

Sri. K. Chandrasekhara Rao

**Literary Forum Convenor**

Dr. S. Divija Devi

### MEMBERS

**Dept. of English**

1. Dr. K. Padmaja
2. Sri. N. Kutumba Rao
3. Dr. G. Srinivasulu
4. Dr. N. Santhi Sri Devi
5.Dr. G. Seshu
6.Dr. P. Anitha
7. Smt. T. Pranayaja

**Dept. of Hindi**

Dr. K. Vijaya Kumari

**Dept. of Telugu**

1. Dr. V. Bhavani
2 . Dr. N. Vijaya Lakshmi
3. Dr. D. Dhatri Kumari
4. Dr. P. Vijaya Lakshmi

**Dept. of Sanskrit**

1. Dr. Ch. Praveen Kumar

**Dept. of Urdu**

1. Sri Sd. Khadar Bhasha

# Message from the Principal



Dear Students and Faculty,

Words can inspire, challenge and unite us all in our shared journey of learning and growing. This quarterly literary magazine of our college is a platform to share our knowledge and creativity.

This college stands as a beacon of promise and hope. Each of you plays a vital role in shaping a vibrant and inclusive community. You have the opportunity to interact with others coming from diverse backgrounds with diverse thoughts, ideas, and experiences.

Education is not just about acquiring knowledge but about fostering a spirit of curiosity, resilience, and empathy. I urge you to use this platform not only to express yourselves but to listen, learn, and grow. Let us all continue to support and uplift each other as we strive for excellence in all that we do.

Remember, each one of you has the potential to create a positive impact on the world. Let this magazine be a testament to the creativity and intellect that thrives

within our college. Keep pushing boundaries, exploring new ideas, and most importantly, never stop believing in the power of your voice.

Wishing you all the very best in your academic and personal endeavors. May this edition inspire you to reach greater heights.

WARM REGARDS

*Dr. V.R. Jyotsna Kumari*

(Principal)



# EDITORIAL

## The Purpose of Life

Human life is said to be very precious and rare. Right from the beginning of civilization, Man has been trying to find the meaning and purpose of life. Many thinkers and philosophers spent their whole time to find out the answers. But, as humans are unique from one another, the resulting answers are also naturally not the same. People view life from different perceptions. So different answers will come. Some see that the purpose of life is to attain God. Some prefer to lead life in earthly pleasures and happiness. Some are ever busy acquiring possessions of money and materials. Some feel happy in serving fellow human beings as they think that service to man is service to God. Acquiring knowledge is the purpose and aim for Some. Getting name and fame is the priority for some. Leading a healthy life is the concern and priority for Some.

The viewpoint from which the life is perceived changes from person to person. Many factors contribute in finding the purpose and meaning of life. Depending on the personal experiences, opportunities, successes and failures, physical and mental experiences, social, cultural and religious conditions, people tend to frame their view points in perceiving life. Life is not a sweet cake for all. It is also a bitter pill for some. The purpose of life is a deeply individual and subjective quest. This quest is a continuous and evolving process carrying through various phases of entire life.

So what is life? And what is the purpose of our life? These questions are ever storming the mind of everyone throughout the life.

Whatever the Purpose we see, may be in a successful career, a loving family, a lifetime quest for knowledge, helping the weak and the poor, serving the needy, growing rich, gaining glory, contributing for advancement of life through inventions and discoveries, we should not forget the humanity and social cause. We must cultivate our mindset to perceive life in a desirable and better way. As we are living as social gatherings along with other creatures, harmony is the most important factor in finding and pursuing the purpose of life. We should live with an ambition to 'Live and Let Live'. Then only we will be at peace with ourselves and can live a happy and harmonious life.

*Hail the universal peace and prosperity*

*Dr. Ganta Srinivasulu*

**Department of English**

UNIVERSAL PEACE FEDERATION

# INDEX



| S. No | Name of the Topic | Name of the Other | Page |
|---|---|---|---|
| 1 | పరిభ్రమణం | K.M.S. Sailaja Rani<br>Lecturer in Computer Science | 09 |
| 2 | Translation of Devi Priya's 'VETA' from his collection of poems "Gali Rangu" | Dr. K. Padmaja<br>Prof. of English | 11 |
| 3 | **The Bard's Gift** | Mr. K. Chandrasekhar Rao<br>Lecturer in English | 12 |
| 4 | ప్రాస పద విన్యాసం | Dr. N. Thyagaraju<br>Lecturer in Commerce | 14 |
| 5 | రామాయణంలో విశిష్ట శ్లోకం | Dr. S. Divija Devi<br>Lecturer in Telugu | 15 |
| 6 | సాగర సౌందర్యం | Dr. V. Bhavaani<br>Lecturer in Telugu | 18 |
| 7 | కొండచింత | Dr. N. Vijayalakshmi<br>Lecturer in Telugu | 20 |
| 8 | हम सब एक हैं | Dr. G. Seshu<br>Lecturer in English | 23 |
| 9 | మానసిక సంఘర్షణ - రక్షణ తంత్రాలు<br>(Psychological Conflict Défense or Adjustment Mechanisms) | Dr. D. Dhatri Kumari<br>Lecturer in Telugu | 25 |
| 10 | తోపులో బడి | Dr. P. Vijayalakshmi<br>Lecturer in Telugu | 36 |
| 11 | తెలుగు భాష | G.V.S. Pranayini Devi<br>Lecturer in Computer Science | 44 |

| | | | |
|---|---|---|---|
| **12** | The Contribution of Vandana Shiva to “Ecofeminism” | Maddela Anusha , B.A. (TTM) | **46** |
| **13** | **చురుకైన వెంకయ్య, సోమరిపోతు సీతయ్య** | V. Akanksha, I B.Com (AT) | **54** |
| **14** | URDU | Sk. Nasreen, II B.Sc (MPCS) | **55** |
| **15** | **ఇద్దరు మిత్రుల కథ** | M. Lakshmi, I B.Com (AT) | **56** |
| **16** | **సురవరం ప్రతాపరెడ్డి** | K. Sathyavathi, II B.Sc (M.CC.CS) | **57** |
| **17** | **నీలి కళ్ళు** | Deepika, Swathi, I B.Com, II Sem. | **58** |
| **18** | URDU | Sd. Nazneen, II B.Sc (MPCS) | **60** |
| **19** | **ముందుచూపు** | O. Sumanjali, II B. Com (CA) | **61** |
| **20** | **Emotions and Learning** | Annapurna Kunala B.A(T.T.M) Sem. 6 | **64** |
| **21** | **తెలుగు గజల్** | Tangirala Shirisha, II B.Com CA | **68** |
| **22** | **టెలివిజన్** | J. Ramya, II B.Com (CA) | **70** |
| **23** | **అమావాస్య చంద్రిక** | Sravani, Roopadevi Bai, I B.Com (G), II Sem. | **72** |
| **24** | URDU | Sk. Sana Sufiya | **74** |
| **25** | **చంద్రయాన్-3** | M. Akhila, II B.Com CA | **75** |
| **26** | **సైనికుడితో ఇంటర్వ్యూ** | B. Hema, II B. Com-CA | **80** |
| **27** | URDU | Sk. Mahammadi, II B.Sc. | **82** |

| | | | |
|---|---|---|---|
| **28** | **బంజారా కొలుపులు** | M. Madhubaala<br>II B.Com (CA) | **83** |
| **29** | **తొలివలపు** | Esther Rani<br>II B.A, (F.E) | **86** |
| **30** | **పల్లెటూరు** | B. Akhilaandeswari<br>II B.A (F.E) | **88** |
| **31** | **ఏది శాశ్వతం.....?** | K. Aruna Bai<br>II B.A (F.E) | **90** |
| **32** | **కూచిపూడి నృత్యం** | K. Reena<br>II B. Com (CA) | **91** |
| **33** | **నక్క కుక్క** | K. Sai Sudha<br>III B.Sc (MPCS) | **94** |
| **34** | **అన్నీ నీవే** | B. Devi Sree<br>III B.Sc (MSCS) | **95** |
| **35** | **కనువిప్పు** | B. Bhadrakaali<br>III B.A. (SHT) | **96** |
| **36** | Your Opinion on this Issue Please | | **99** |





# పరిభ్రమణం

K.M.S Sailaja Rani
Lecturer in computer Science.

"కాదేది కవిత కనర్హం" అన్నారు ఆనాడు శ్రీ శ్రీ

"కాదేది పరిభ్రమణానికి అనర్హం" అన్నట్టుంది నేటి ప్రజల ధోరణి.

కొలంబస్ ఎక్కడ ప్రయాణం మొదలుపెట్టాడో, అక్కడకే చేరి,

భూమి గుండ్రంగా ఉందని రుజువు చేసాడు ఆనాడు.

పొరుగు రాష్ట్రాల్లో 'హస్తానికి' పరిపాలనా పగ్గాలు ఇచ్చి

ఆంధ్ర దేశంలో 'పచ్చ' పార్టీకి అధిక మెజారిటి ఇచ్చి,

అసలైన అభివృద్ధి వచ్చేవరకు

అవకాశాలు మారుతుంటాయని

చెప్పకనే చెప్పింది ప్రజా ధోర(వా)ణి.

రాజకీయాలలో పడిలేవటం,

పాత క్రొత్తలకూ సహజమేనని చూపించింది ఈనాడు.

ఒకప్పటి సావిత్రి 'ఫ్యాషన్స్',

'మహానటి' విడుదలతో వాడుకలోకి వచ్చి,

క్రొత్త ఒక వింతైనా, పాత 'ఆపాత మధురమ'ని

మరోసారి ఆ దిశగా నడిపించాయి.

తాతలనాటి ఆనర్స్ కోర్సుల ప్రహసనం

మళ్ళీ ఇప్పుడు మొదలై,

విద్య కూడా పాత క్రొత్తల మధ్య

పరిభ్రమణమేనని సూచిస్తోంది ఈనాడు.

చరిత్రైనా


రాజకీయాలైనా.....

సినిమాలైనా.......

విద్యయైనా .......

విజ్ఞానమైనా .........

పాత క్రొత్తల పరిభ్రమణానికి ఇంతకంటే నిదర్శనమేమి కావాలి !!



# Translation of Devi Priya's 'Veta' from his collection of poems "Gali Rangu"

## Veta = Hunting

**Dr. K. Padmaja**
**Professor of English**

Shadows just follow but
do they hunt a human...
hunger and thirst are only to you and me
but will the shadows too possess them...
if horns sprout to the shadows and if fangs grow....
if shadows too learn to shoot guns....
will world wars of shadows occur
on the earth, this whole earth...?

Do the shadows bleed...
then in the shadows
will Spartacuses, Bhagat singhs
and Komuram Bheeems take birth...
will Goutama Buddhas, Jesus Christs
and Ambedkars incarnate...
in the shadows...
then will shadowy Bagavadgiitas
Bibles, Qurans come down in a divine way?
do shadows hunt humans really...
do shadows really
develop a taste for blood...!



**Mr. K. Chandrasekhar Rao,**

**Lecturer in English.**

## A Truth

Meaning of life is missing

In the jungle of falsity,

Fiction, fabrication,

Mendacity, hypocrisy,

Deceit, dishonesty and misinformation .

The soul suffers suffocation.

The heart feels confused.

Desperate search for

Love, care and trust continues..

Among the crooked lanes of inevitabilities.

Disintegration is the name of the game.

# The Bard's Gift

My conscious world is a garden

Every poet I've read is a warden

Pray you, patiently harken!

Every image they've gifted

Has got my world lifted

And all the while persisted

Every word they've used

Has effectively infused

A sense to the world so diffused

Every emotion they've conjured up

Has had my inner world built up

And has remained a secure backup.

Every beauty they've imagined

Has in my mind been ingrained

Has been in my memory retained

Every rhythm they've woven

Has become the modifying leaven

Has given the taste of the heaven

Every character they've portrayed

Has in my person it's own shade.

Has been my personality's colonnade

To be a ward of a bard

Is life's best reward

Is a man's high award ..



# ప్రాస పద విన్యాసం

డా. యస్. త్యాగరాజు

వాణిజ్య శా స్త్ర అధ్యాపకులు

శరీరమును బాధించేది - వ్రణము

ఆహారములో  తప్పని సరి - లవణము

జీవిత కాలములో తప్పించలేనిది - మరణము

స్వార్థపరులు  స్వలాభం  కొరకు  చేసేది - మారణము

విశ్వ  విజేత కావాలంచే  ఆలోచన -  కంకణము

జీవనగమనంలో ప్రతి కలయిక  -  ఆనంద క్షణము

భగవంతుని చేరేందుకు సోపానం - శ్రవణము

ఇతరులను గురించి అవగాహన  లోపము - అపార్థం

జీవితము అనేది కాకూడదు - వ్యర్థము



# రామాయణంలో విశిష్ట శ్లోకం

డా. యస్. దివిజాదేవి

తెలుగు అధ్యాపకురాలు

ఒకసారి విక్రమాదిత్య అనే రాజుకు తన సభలో ఉన్న "నవరత్నాలలో" ఎవరు ఉత్తమ పండితులో తెలుసుకోవాలని అనిపించింది. రాజ్యసభలో ఉన్న పండితుల అందరినీ పిలిచి "రామాయణం" లో ఉన్న శ్లోకాలలో అత్యంత ముఖ్యమైన శ్లోకం ఏది అయి ఉంటుంది అని ప్రశ్నించారు. ఆ శ్లోకం గురించి చెప్పిన వారికి 1000 బంగారపు నాణేలు ఇస్తాము అని కూడా ప్రకటించారు.

ఈ శ్లోకాన్ని రామాయణంలో నుంచి వెతికి పట్టుకోవడానికి పండితులకు విక్రమాదిత్యుడు 40 రోజుల గడువు ఇచ్చాడు.

విక్రమాదిత్యుని రాజ్యసభలో "వరరుచి" అనే ఒక బ్రాహ్మణుడు ఉన్నాడు. అతనికి ఆ వెయ్యి బంగారు నాణాలు ఎలాగైనా సంపాదించాలి అని కోరిక కలిగింది. అప్పుడు ఆ వరరుచి దేశాటనకు బయలుదేరి అనేక రాజ్యాల లో తిరిగి రామాయణం లో ఉన్న ముఖ్యమైన శ్లోకం ఏది అని అందరు పండితులను అడగటం మొదలు పెట్టాడు. అయితే అతనికి రామాయణం లో ఉన్న అన్ని శ్లోకాలలో ఒకే ఒక్క శ్లోకాన్ని ఉత్తమమైనది అని చెప్పటం సాధ్యం కాదు అన్న సమాధానమే దొరికింది.

40 రోజులలో చివరి రోజు అతను తన రాజ్యానికి తిరిగి వస్తూ అలసిపోయి ఒక చెట్టుకింద విశ్రాంతి తీసుకుంటున్నాడు. నిద్రపోతున్న సమయంలో ఆ చెట్టు మీదకు ఇద్దరు వనదేవతలు వచ్చి సంభాషించుకుంటూ ఉన్నారు. వారిలో ఒక వనదేవత మాట్లాడుతూ మాటల్లో రామాయణంలో ప్రముఖమయిన శ్లోకం "మాం విద్ధి... అని చెప్పింది. ఆ సంభాషణ విన్న వరరుచికి ఎంతో ఆనందం కలిగింది.

అతను వెంటనే విక్రమాదిత్య రాజ్యసభకు వెళ్లి ఆ ముఖ్యమయిన శ్లోకం ఏదో చెప్పాడు. ఆ శ్లోకం ఇది -

రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్

అయోధ్యామటవీం విద్ధి గచ్ఛ తాత యథాసుఖమ్

ఆ శ్లోకాన్ని విన్న విక్రమాదిత్యుడు ఆ శ్లోకానికి ఉన్న ప్రాముఖ్యత ఏమిటి? అని అడిగాడు. అతను చెప్పిన 18 రకాలయిన అర్థాలను విన్న విక్రమాదిత్యుడు రామాయణంలో ఇదే ఉత్తమమైన శ్లోకంగా భావించి అతనికి 1000 బంగారు నాణేలను బహుమతిగా ఇచ్చాడు.

ఈ శ్లోకంలో ఉన్న అర్థం ఏమిటి?

ఎందుకు ఈ శ్లోకం అంత ముఖ్యమయినదిగా చెప్పారు?

ఈ శ్లోకం వాల్మీకి రామాయణంలోఅరణ్యకాండలో 40వ సర్గలో వస్తుంది.

రాముడు అరణ్యాలకి వెళ్తున్నాడు అని తెలిసి లక్ష్మణుడు తను కూడా అరణ్యాలకు బయలుదేరుతూ, తన తల్లి "సుమిత్ర" ఆశీర్వాదం కోరినప్పుడు సుమిత్ర లక్ష్మణుడికి చెప్పిన సమాధానం ఈ శ్లోకం.

ఈ శ్లోకానికి ఉన్న అనేక అర్థాలలో కొన్ని మనం ఇప్పుడు చూద్దాం.

రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్.

అయోధ్యామటవీం విద్ధి గచ్ఛ తాత! యథాసుఖమ్॥

మొదటి అర్థం:

ప్రతి పదార్థం: రామ= రాముడు; దశరథం=దశరథుడు; విద్ధి=అనుకో; మామ్=నేనే; జనకాత్మజ= జనకుని కూతురు; విద్ధి=అనుకో; అయోధ్యా=అయోధ్య; మాటవీం=అడవి; విద్ధి=అనుకో; గచ్ఛ= వెళ్ళు; తాత= పుత్ర; యథా సుఖమ్=సుఖంగా.

**భావం:** లక్ష్మణా! రాముడే దశరథుడు అనుకో, సీతనే నేను(సుమిత్ర) అనుకో, అడవినే అయోధ్య అనుకో, సుఖంగా వెళ్ళిరా!

**రెండవ అర్థం:**

**ప్రతి పదార్థం:** రామ= రాముడు; దశరథం= (దశ = పక్షి రథం=రధం) పక్షిని రధంగా కలిగిన వాడు, విష్ణువు; మామ్= లక్ష్మీదేవి; జనకాత్మజ=జనకుని కూతురు; అయోధ్యా= శత్రుదుర్భేద్యమయినది(వైకుంఠం); మాటవీం=అడవి; విద్ధి=అనుకో; గచ్ఛ= వెళ్ళు; తాత= పుత్ర; యధా సుఖమ్=సుఖంగా

**భావం:** ఓ పుత్రా! ఈ రాముడే శ్రీమహావిష్ణువు, సీతే శ్రీ మహాలక్ష్మి, వారిద్దరూ ఎక్కడ ఉంటే అదే వైకుంఠం అనుకుని సుఖంగా వెళ్లిరా!

**మూడవ అర్థం:**

**ప్రతి పదార్థం:** రామ=రాముడు; దశరథం=దశరథుడు: విద్ధి=వలెనే: మామ్=నీ తల్లి (కైకను ఉద్దేశించి); జనకాత్మజ=జనకుని కూతురు; విద్ధి=వలెనే; అయోధ్యా=అయోధ్య; మాటవీం=అడవి; విద్ధి=వలెనే; గచ్ఛ=వెళ్ళు; తాత=పుత్ర; యధా సుఖమ్= వీలయినంత సుఖంగా !

**భావం:** ఓ పుత్రా! నీ తండ్రి దశరధుడు భార్యమాటని విని, అత్యంత అమూల్యమయిన రాముని సాంగత్యం పోగొట్టుకుని ఎలా దుఃఖిస్తాడో, సీత మాట విని రాముడు కూడా అతనికి అమూల్యమయిన సీతను చేజార్చుకుని దుఃఖాన్ని పొందుతాడు.

రాముడు లేక అయోధ్య ఎలా శోకిస్తుందో అలాగే అరణ్యం కూడా సీత జాడ లేక శోకిస్తుంది. కనుక వీలయినంత ధైర్యం చెప్తూ రాముని చెంత నీవు ఉండు.



# సాగర సౌందర్యం

డా. వి. భవాని

తెలుగు అధ్యాపకురాలు

పారా వారము కాదది నా పాలిట పెన్నిధి

హృదయపు తంత్రులను మీటినట్లున్నది

కెరటాలు నా మనసును హరించినవి

అనిర్వచనానందానుభూతి ఏదో చెప్పలేను

ఏవేవో భావాలు భాషకందని భావాలు

అంతులేని బాధను కలిగిస్తున్నాయి

అంతలోనే తమ అలల అందంతో మురిపిస్తున్నాయి

మైమరపిస్తున్నాయి కథలు కబుర్లు చెబుతున్నాయి

కనువిందు చేసే తెల్లని నురగలు కావవి

మల్లెపూదండలతో నన్నాహ్వానిస్తున్నట్లున్నవి

అలల అల్లరి ఇంతని చెప్పలేను

పది నెలల పసి పిల్లల వలే కేరింతలు కొడుతున్నాయి

పదహారేళ్ల పడుచు వలే పరుగులెడుతున్నాయి

మనసునందలి బాధల్ని తనలో కలుపుకుంటానంటూ

చేతులు చాపుతున్నాయి

భావావేశాన్ని కలిగించడం నా జన్మహక్కని చాటి చెబుతున్నాయి

కానీ భాషావేశం రాకుండా నాలాంటి అభాగ్యుల్ని

శపించడం కూడా తన హక్కే అంటున్నాయి

లీలామానుష చిత్రుని  లీలలు తెలియంగ రావు కదా

ఏమైనా సాగర దర్శనం నా మనస్సును కదిలించి వేసింది

భాష కందని భావాలతో.....



# కొండచింత

నల్లపనేని విజయలక్ష్మి

తెలుగు అధ్యాపకురాలు

ఏడు సంవత్సరాలుగా

ఎన్నోసార్లు నీ నీడలో నిలిచా

వందల అడుగులు

నీ ప్రక్క నుండే నడిచా

నా తలపుల్ని ఏ పరుగులు కమ్మేశాయో

కొండచింతా!

నిన్ను గమనించనేలేదు

గాఢమైన పరిమళాన్ని

విరజాజుల్లా వెదజల్లలేననుకున్నావో!

గ్రీష్మపు రాత్రుల్ని

మల్లెపూలలా చల్లబరచలేననుకున్నావో!

పరిమళాన్ని సైతం పొదుపుగానే పంచే సిగ్గరీ!

ఒకానొక ఆమని వేళ

ఒక్కసారిగా ఒడలంతా విచ్చుకున్న పూలతో

సున్నిత సుమధుర సుగంధంతో

నీవు నన్ను పలకరించాక కదూ!

మత్తెక్కించే సువాసనతో

ఇంటి వరకూ వెంబడించాక కదూ!

ఆ ఆమోద మూలాలను అన్వేషించింది

నీ ఔన్నత్య శిఖరాలను దర్శించింది

కొమ్మల రెక్కలను చాచి

ఎండపొడనైనా తగలనీయక

వాన చుక్కనైనా జారనీక

నీడనిచ్చే నిర్మల మానసం

పచ్చని గొడుగు మీద

పరుచుకున్న పసిడి పూలను

అల్లనల్లన జారవిడుస్తూ

పసుపు తివాచీని పరిచి

సేదదీర రమ్మని పిలిచే

స్వచ్ఛ దయార్ద్ర హృదయం

అద్భుత పరిమళాన్ని దాచుకున్నా

ఆర్భాటం చేయని వినయం

కొంతమంది మనుషులు సైతం

అచ్చంగా నీలాగే!

**ఎంతో చేసి**

**అంతగానూ ఒదిగి**

**నిర్వికారంగా**

**నిరాడంబరంగా**

**అచ్చంగా నీలాగే!**





# हम सब एक हैं

**Dr. G. Seshu**
**Lecturer in English**

एक हैं, एक हैं, हम सब एक हैं,
धरती एक, आकाश एक, हम सब एक हैं।
देखो ना आकार, ना लिंग, ना सीमाएँ,
नापो ना हमको किसी और की परछाईं।

घर हो या खेत, लालन हो या पालन,
चाहिए बस अपनेपन का दामन,
फिर ये कैसा भेद, जो करे हमें कैद,
तोड़ो ना हमें किसी और की बराबरी से,
जोड़ो हम सबको मानवता के नाम से।

हम सब हैं जैसे एक ही माला के मोती,
संग जुड़ें तो चमकती हैं रौशनी।
अगर एक रहें तो आगे बढ़ें,
एक रहें तो घर-बार बढ़ें,
एक रहें तो देश बढ़े,
एक हैं, एक हैं, हम सब एक हैं।

एक हैं, एक हैं, हम सब एक हैं,

धरती एक, आकाश एक, हम सब एक हैं।

दिया और बाती की तरह संग जलें,

सभी धर्मों के फूल एक बगिया में खिलें।

आओ मिलकर करें ये प्रण,

सबके दिल में बसाएँ अपनापन।

जब एकता की राह पर हम चलें,

सपनों का भारत स्वर्णिम बने।

एक हैं, एक हैं, हम सब एक हैं।



# మానసిక సంఘర్షణ - రక్షణ తంత్రాలు

## (Psychological Conflict – Defense or Adjustment Mechanisms)

డా. డి. ధాత్రికుమారి

తెలుగు అధ్యాపకురాలు

### ఉపోద్ఘాతం:

ప్రతివ్యక్తి జీవితంలో అనేక రకాల సంఘర్షణలకు తరచుగా గురియవుతూ ఉండడం సామాన్య విషయం. మానసిక సంఘర్షణ వలన మానసిక అనిశ్చితి(Confusion) కలుగుతుంది. అనిశ్చితి వ్యాకులత (Anxiety)ను కలిగిస్తుంది. ఈ వ్యాకులత ఎన్నోరకాల మనో రుగ్మతలకు మూలాధారము.

### రక్షణ తంత్రాలు – నిర్వచనాలు:

1. "ఘర్షణలకు లోనైన వ్యక్తి ఉద్రిక్త పరిస్థితులను తట్టుకొనుటకు, తన అహాన్ని (Ego) రక్షించుకొనుటకు కొన్ని నివారణా చర్యలను అనుసరిస్తాడు. వీటినే "రక్షణ తంత్రాలు' అంటారు. - సిగ్మండ్ ఫ్రాయిడ్

ఇవి వ్యక్తి మూర్తిమత్వాన్ని కాపాడతాయని ఫ్రాయిడ్ అభిప్రాయం.

2. మానసిక గాయాలు (Emotional set backs) మానసిక అనిశ్చితి(Confusion), మానసిక సంఘర్షణలు మొదలగు అవాంఛనీయ కారణాల వలన వ్యక్తి సమతుల్యం (Emotional Balance) నశించే పరిస్థితి ఏర్పడి మనస్సు రకరకాల ప్రక్క దారులు తొక్కుటనే "రక్షణ తంత్రాలు" అంటారు. – పేజ్ (Abnormal Psychology)

* ఈ 'రక్షణ తంత్రాలు' అనే పదాన్ని మొదటిసారిగా "సిగ్మండ్ ఫ్రాయిడ్" ప్రతిపాదించారు.

- ఈ రక్షణ తంత్రాలు చాలా వరకు అచేతనావస్థలో జరిగిపోతుంటాయి.

### రక్షణ తంత్రాల విధి:

రక్షణ తంత్రాలు వాస్తవాన్ని ఏదో ఒకరకంగా మార్పు చేసి (distort) మానసిక సంఘర్షణల వలన కలిగే బాధ నుండి వ్యక్తిని కాపాడుతాయి.

రక్షణ తంత్రాలు సంఘర్షణలకు దారితీసే పరిస్థితులనేం మార్చవు. కేవలం ఆ సంఘర్షణ గురించిన వ్యక్తి ఆలోచనను మాత్రమే మార్చుతాయి. అంటే రక్షణ తంత్రాలన్నింటిలో ఆత్మ వంచన (self deception) భావం ఉంది. రక్షణ తంత్రాల వలన కొన్ని ఉపయోగాలు కూడా కలవు.

1. అహాన్ని (Ego) పరిరక్షించు కొనుట

2 వ్యాకులతను తగ్గించుకొనుట (anxiety)

3. వ్యక్తి మూర్తిమత్వాన్ని ఛిన్నాభిన్నం కాకుండా కాపాడుట.

సిగ్మండ్ ఫ్రాయిడ్ అనేక రకాలైన రక్షణ తంత్రాలను పేర్కొన్నారు. అవి

1. స్వైర కల్పన (Fantasy)
2. దమనము (Repression)
3. ప్రక్షేపణము (Projection)
4. ఉదాత్తీకరణము (Sublimation)
5. స్థానభ్రంశము/విస్థాపనము (Displacement)
6. హేతువాద వితరణ (Rationalization)
7. ప్రతిగమనము (Regression)
8. పరిహారము (Compensation)
9. తాదాత్మీకరణము (Identification)
10. అంతః క్షేపణము (Introjection)
11. ప్రతి చర్యను రూపొందించటం (Reaction formation)
12. ఉపసంహరణ (Withdrawal)
13. తిరోగతి లేదా వ్యతిరేకత (Reversal Formation)

### 1. స్వైర కల్పన (Fantasy) :

పగటి కలలు కనుట ద్వారా తీరని కోరికలకు ఉపశపనం కలిగించుకునే ఒక పద్ధతి ఇది. పగటి కలలు కనడం ప్రత్యేక మానసిక అవరోధాలకు సంబంధించి ఉంటుంది. "సంఘర్షణలకు లోనైన వ్యక్తి తనలో ఏర్పడిన అవరోధాలు, మానసిక వ్యాకులత పరిస్థితులకు తట్టుకోలేక వాస్తవిక ప్రపంచాన్ని మరచి ఊహాలోకంలో తన తీరని కోరికలను సంతృప్తి పరచుకున్నట్లు కలలు కంటూంటారు. ముఖ్యంగా ఇది బాల్య, కౌమార దశలలో జరుగుతుంది. ఇది మితిమీరిపోతే అనర్థాలకు దారితీస్తుంది. మానసిక ఉపశమనం కలిగినా, నిజ జీవిత సమస్యల పరిష్కారానికి యిది సహకరించదు. మితిమీరిన స్వైరకల్పన వ్యక్తిని వాస్తవిక ప్రపంచానికి చాలా దూరం తీసుకపోయి నిజజీవితంలో సమస్యలు పరిష్కరించుకోలేక పోయేటట్లు చేస్తుంది.

ఉదా: 1. తల్లిదండ్రులు కలిగించు మానసిక అవరోధాలను తట్టుకొనుటకు పిల్లవాడు ‘వారు తన తల్లిదండ్రులు కారని, తాను ఒక ధనవంతులైన దంపతుల సంతాన’మని పగటికలలు కనడం.

2. చాలా పేదరికంతో బాధ పడుతున్న వ్యక్తి తాను గొప్ప సంపన్నుడైనట్లు ఊహించుకొని ఆ ఊహాలోకంలో తాను ఎలా ప్రవర్తిస్తాడో ఇతరులు తనను ఎంత గౌరవిస్తారో మొదలైన ఊహలలో విహరించడం.

3. చాలామంది యువకులు తమను తాము వివిధ రంగాలలో, తమకు నచ్చిన రంగంలో నాయకులుగా ఊహించుకొని తృప్తి చెందడం.

### 2. దమనము (Repression) :

వ్యక్తి తనకు నచ్చని ఆందోళనను రేకెత్తించే, బాధను కలిగించే ఆలోచనలను, ఉద్వేగాలను, సంఘర్షణలను, కోర్కెలను చేతనావస్థ (Conscious level) నుంచి అచేతనావస్థకు (Unconscious level) తరలించుటను ‘దమనము’ అంటారు. - ఫ్రాయిడ్

1. అణగ ద్రొక్కబడిన ప్రేరణలు, దమనము చేయబడిన కోరికలు, ఘర్షణలు ఇవన్నీ కలల రూపంలో బయటకు వస్తాయి. దమనం సరిగా జరిగితే వ్యక్తి బాధ కలిగించే వాటిని మరచిపోయి ఉపశమనం పొందుతాడు.

తీరని కోరికలు మనస్సును వ్యాకులత పరుస్తుంటాయి. అందుకని వ్యాకులతను, భరింపలేని తీరని కోరికలను బలవంతంగా అణచివేస్తాం.

**Dreams are wish fulfilling – Frude:**

2. దమనము చేయబడిన లక్షణాలు మానసిక వ్యాధుల రూపంలో బయటకు వస్తాయి.

ఎ. బీదవాడు కళాశాల చదువులు చదువలేడు. కావున పై చదువులు చదవాలనే కోరికను బలవంతంగా అణచుకుంటాడు. ఇదే దమనము.

బి. మనకు ఇష్టమైనా మనకు అందుబాటులో లేని వ్యక్తిని గురించి ఆలోచించి, సంఘర్షణ వలయంలో చిక్కుకొని వ్యాకులత పొందేకంటే, ఆ వ్యక్తిని మరచిపోయి మరొక అందుబాటులో ఉన్న వ్యక్తి వైపు మన ఆలోచనలను మార్చుకోవడం.


* 'అమ్నీషియా' అనే నాడీ రుగ్మతలో వ్యక్తులు ఈ రక్షణ తంత్రాన్ని ఉపయోగిస్తారు.

**ఉద్దేశపూర్వకంగా మరచిపోవుట(Selective Forgetting):**

కొన్ని విషయాలను కావాలని మరచిపోవుట. ఇది అచేతనావస్థలో (in Unconscious Stage) జరుగుతుంది.

"Free Association Technique ద్వారా Frude Psycho Analytical Theory ని వివరించారు. అత్యధిక బాధలకు లోనైనప్పుడు వాటిని వ్యక్త పరచి ఉపశమనం పొందే ప్రక్రియ ఇది. దీనిని కెథారసిస్ (Catharsis) అంటారు.

Abnormal people are not haunted by devils or super natural powers but by their problems.




**3. ప్రక్షేపణము (Projection) :**

వ్యక్తి తన లోపాలను, తప్పులను, తీరని కోరికలను, అసంతృప్తి భావాలను, ప్రేరణలను ఇతర వస్తువులకు గాని, వ్యక్తులకు గాని ఆపాదించుట. ఇది అపస్మారక స్థితిలో (Unconscious Stage) లో జరుగుతుంది.

వ్యక్తులు తమలోని ప్రేరకాలను తెలుసుకొని అవి సాంఘిక ఆమోదం పొందవని తెలుసుకున్నప్పుడు ఇతరుల మీద తోయడం.

ఉదా: పరీక్ష ఎందుకు తప్పావు అంటే దానికి మాష్టారుగారు సరిగా చెప్పలేదని యితరుల మీదకి తోయడం.

4. ఒక వ్యక్తికి ఒక రాజకీయ నాయకుడంటే ఇష్టంలేదు. 'అందరూ అతనంటే ఇష్టం లేదంటారు'. పైకి అతనికే ఆ రాజకీయ నాయకుడంటే కొంత సానుభూతి ఉన్నట్లు చెబుతాడు.

"An individual will ascribe his own feelings, emotions, motives, complexes is other persons of things"

ఒక వ్యక్తి తనలో వున్న కోరికలను, భావావేశాలను ప్రేరణలను, స్వభావాలను ఇతరులకు ఆపాదించుటను ప్రక్షేపణము (projection) అంటారు.

'projection is an unconscious phenomena.'

### 4. ఉదాత్తీకరణము (Sublimation) :

"Canalizing the motives of the individual into social approved ways"

"సంఘము అంగీకరించకుండా వుండే అవసరాలను, ప్రేరణలను సరియైన త్రోవలోనికి మళ్లించుట".

"ఉద్వేగ పూరితమైన ఆలోచనలను, తీరని కోరికలను ప్రత్యామ్నాయ కార్యకలాపాల ద్వారా, నిర్మాణాత్మక క్రియలలో కేంద్రీకరించి తీర్చుకొనుటే ఉదాత్తీకరణము."

అంటే తీరని కోరికలను విధ్వంసక కార్యక్రమాలలో దుర్వినియోగం చేయకుండా నిర్మాణాత్మకమైన విధంగా సద్వినియోగం చేస్తూ సామాజిక అంగీకార లక్ష్యం వైపు మరలించుట.

ఉదాత్తీకరణ పరిణతి (Maturity) గుణాన్ని కలిగి వుంటుంది. ఎందుకంటే అది వ్యక్తిని సమస్య నుండి పారిపోకుండా చేసి దాన్ని మంచి మార్గాన్ని ఎన్నుకొని పరిష్కరించేటట్లు చేస్తుంది.

ఫ్రాయిడ్ - వ్యక్తిలో లైంగిక వాంఛ సఫలం కానప్పుదు ఆ వాంఛను అతడు ఇతర అంగీకారమైన మార్గాలకు మళ్లిస్తాడు అంటారు. ఉదాత్తీకరణ మనస్సుపై వున్న ఉద్రిక్తత (Tension)ను సడలిస్తుంది. ప్రకృతిలో లైంగిక వాంఛలే చాలా సందర్భాలలో అనంగీకారంగా వుంటాయి. అప్పుడు వ్యక్తి ఆ వాంఛను కవిత్వం, చిత్రలేఖనం, సంగీత సాహిత్యరూపాలలో సృజనాత్మకంగా ప్రదర్శిస్తాడు. ఈ విధముగా అతడి వాంఛకు సంతృప్తి కలిగిస్తాడు. ఇక్కడ అతడి ప్రక్రియకు సమాజ ఆమోదం లభిస్తుంది.

ఉదా: భగ్న ప్రేమికుడు తన ప్రేయసి మీద కవిత్వాలు వ్రాసి పెద్ద కవిగా మారుట. బొమ్మలు గీయుట ద్వారా పెద్ద చిత్రకారుడు అవుట.

కీట్స్, ఇజబెల్లా, ఎమ్. ఎఫ్. హుస్సేన్ పెయింటింగ్స్, నర్సులు పిల్లలను, పేషెంట్లను ట్రీట్ చేయుట.

### 5. స్థానభ్రంశము/విస్థాపనము (Displacement) :

'దౌర్జన్య ప్రతిచర్యలను, ఒకరి పట్ల చూపించ వలసిన కోపమును ఇతరుల పట్ల చూపించుట'. ఈ పద్ధతిలో వ్యక్తి కోరికను మార్చడు. కోరికను అంగీకరిస్తాడు కానీ చేయదలచుకున్న పనిని గమ్యం మార్చి చేస్తాడు. గమ్యం మార్చుటకు చాలా కారణాలుండవచ్చును. తన లోపమును ఇతరులపై త్రోసి సమర్థించుట, తాను సమర్థించుకోలేనప్పుడు యితరులను దూషించుట మొదలగునవి.

ఉదా: ఆఫీసులో అధికారి తన తప్పిదాలకు, లోపాలకు దండిస్తే అతనికి తన అధికారి మీద చాలా కోపం వచ్చింది. అయితే తన కోపాన్ని అతని మీద ప్రదర్శించలేడు . కనుక దానిని ఇంటికి వచ్చి తన భార్యపై కోపం ప్రదర్శించుట లేక తన క్రింది అధికారిని కోపగించుట మొదలైన అతడు తన లోపాన్ని వేరే ధ్యేయం మీదకు చూపిస్తున్నాడు.

2 అన్నదమ్ములలో అన్నకు తమ్ముడి మీన చాలా కోపం వచ్చింది. తమ్ముణ్ణి కొడితే తల్లి దండ్రులు తనను శిక్షించవచ్చని ఆ కోపాన్ని తన వద్దనున్న బొమ్మమీద చూపించి పగులగొట్టుట.

### 6. హేతువాద వితరణ (Rationalization):

'(వ్యక్తి) తన లక్ష్యసాధన విషయంలో విఫలమైనప్పుడు తన చర్యలను ఏదో ఒక కారణంతో సమర్థించుకోవటం హేతుకీకరణం'.

లక్ష్యం కోరదగినదై వుండి (desirable) అసాధ్యంగా కనిపించినవుడు దానిని కోరదగనిదిగా పరిగణించుట 'హేతుకీకరణం'. దీనినే కుంటిసాకు చెప్పుట అంటారు. మనం చేసే పనులకు అసలు కారణం కాకుండా మరొక (కారణం) హేతువును చూపించుట.

ఉదా: 1. నక్క ఎన్నోసార్లు ద్రాక్షపండ్లు అందుకోవాలని ప్రయత్నించి విఫలమై 'అవి పుల్లనివి' ('ద్రాక్ష పండ్లు పుల్లన' అనే సామెత) అని వెళ్లి పోవుట దీనికి సరిగా వర్తిస్తుంది.

2. పరీక్ష సరిగా చదవక తప్పి పరీక్ష ఎందుకు తప్పావు అంటే ఉపాధ్యాయుడు సరిగా చెప్పలేదని కుంటిసాకు చెప్పుట.

### 7. ప్రతిగమనం (Regression):

పూర్వదశకు తిరోగమించుట. (Psychological+Physiological) అనుకొన్నది సాధించలేనప్పుడు లేక ఆ స్థానము కోల్పోయినప్పుడు వ్యక్తి తన పూర్వ స్థానానికొస్తాడు.

వ్యక్తి తన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించలేకపోయి నిస్సహాయతలో పసిపిల్ల వానివలే ప్రవర్తించుటను ప్రతిగమనం అంటారు.

ఉదా: 1. నిస్సహాయ స్థితిలో ఉద్యోగం కోల్పోయిన ఒక వ్యక్తి ఏమి చేయాలో తోచక పసిపిల్లవాని వలే ఏడ్చుట. వస్తువులను విసిరి కొట్టుట మొదలగునవి. ఇక్కడ వ్యక్తి తన బాధ్యతలను విస్మరించి ఉపశమనం పొందుతున్నాడు. దీనివలన అతనికి యితరుల సానుభూతి లభిస్తుంది.

2. తల్లి అంటే ఎంతో ప్రేమగల ఒక యువతి ఒక వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకుంటుంది. ప్రేమను వదలుకోలేక, తల్లిని వదలి ఉండలేక ఆ సంఘర్షణను తట్టుకొనుటకు వివాహం గురించిన ఆలోచనలు మనసులోనికి రానీయకుండా చిన్న పిల్లలు ఆడుకునే బొమ్మలతో ఆడుకొనుట ప్రారంభించుట.

**8. పరిహారము (Compensation):**

"ఒక రంగంలో బలహీనతలను సరిదిద్దుకొనుటకు వేరొక రంగంలో రాణించుట."

"వ్యక్తి కోరిక తీరనపుడు దానికి ప్రతిహారంగా (బదులుగా) ప్రత్యామ్నాయాన్ని ఎంచుకొనుట." (లేదా) ఒక మార్గములో గమ్యము చేరి సంతృప్తి చెందనివాడు మరో మార్గములో మరో గమ్యము చేరి సంతృప్తి చెందుటను పరిహారము అంటారు.

ఉదా: విద్యావిషయాల్లో ప్రవీణత చూపలేని విద్యార్థి ఆటపాటల్లో, ఇతర అంశాలలో నైపుణ్యతను సాధించి సంతృప్తి చెందుట.

ఉదా: ఆచార్య కోడి రామమూర్తి, హెలెన్ కిల్లర్, డెమొస్థనీస్.

**9. తాదాత్మ్యకరణము (Identification):**

"తమను తాము ఇతరులలో గుర్తుంచుకోవడం".

వ్యక్తి తనను తాను మరొక వ్యక్తితో పోల్చుకొని తనలో లోపించిన లక్షణాలను అతనిలో చూడడాన్ని తాదాత్మ్యకరణము అంటారు.

"వ్యక్తి తాను సాధించలేనిది ఇంకొకరు సాధించినపుడు అది తనే సాధించినట్లు తృప్తిచెంది అనుభూతిని పొందుట".

"ఇతరులలో కలిగిన అభిలషణీయమైన గుణాలను తన మూర్తిమత్వంలో చేర్చుకొని వ్యక్తి ప్రవర్తించుట". ఒక విధంగా దీనిని నాయక (Hero) ఆరాధన అనవచ్చు.

అంటే కోరికలు తీరని వాడు కోరికలు తీరిన వాడిని చూచి సంతోషించుట.

ఉదా: 1. క్రికెట్ ఆడేవారు తాను గవాస్కర్ అనుకొనుట. టెండూల్కర్ అంటే ఇష్టపడే క్రికెట్ క్రీడాకారుడు టెండూల్కర్ వలే బ్యాటు ఊపుట.

2. ఒక యువకునికి అంగవైకల్యం కలదు. అతనికి ఆటలంటే చాలా ఇష్టం. అయితే ఆడి గెలవడం అనేది అతనికి సాధ్యంకాదు. ఎవరైనా తన స్నేహితుడు ఆడుతున్నప్పుడు తనే ఆడినట్లు, గెలిచినట్లు భావించుకొని తృప్తి చెందుతాడు.

ఇతరుల వలే గుర్తించుకొనే మనషులు, వాళ్ళవలే వేషధారణ చేసుకోవడం. వాళ్ళవలే మాట్లాడటం చేస్తారు.

### 10. అంతః క్షేపణము (Introjection):

ఇది ఒక విధంగా తాదాత్మ్యీకరణము వలే ఉంటుంది. కాని ఇక్కడ వ్యక్తి యితరులతో గుర్తింపబడాలనుకోడు. ఇతరులతో సంబంధం లేక తనకు తానే గొప్ప అనే స్వభావాన్ని పెంచుకుంటాడు.

### 11. ప్రతిచర్యను రూపొందించుట (Reaction formation) :

"అభిలషణీయం కాని ఇతర వ్యక్తి ఉద్దేశ్యాన్ని అలవాట్లను, వైఖరులను ఎదుర్కొనుటకు వ్యక్తి ఆడే నాటకం" ఇది.

1. "సంఘర్షణల ద్వారా వ్యాకులతలో చిక్కుకొన్న వ్యక్తి తనలోని ప్రేరకాలకు వ్యతిరేకమైన ప్రేరకాలను ఊహించుకొని వాటిద్వారా పరిహారాన్ని పొందుట". ఇందులో వ్యక్తి పైకి ఎదుటి వ్యక్తే నిజమన్నట్లు ప్రవర్తించి అతని దుష్ప్రవర్తనను బయటపెట్టుట.

2. ఒక వ్యక్తి మనస్సులో ఒక విషయంపై కోరిక హెచ్చుగా వున్నా, పరిస్థితులను బట్టి అది వద్దు అని చెప్పుకొనుట.

ఉదా: బాగా ఆకలిగా ఉన్నప్పుడు ఎవరింటికైనా వెళ్తే వారు ఏమైనా ఆ ఫలహారం ఇవ్వబోతే వద్దని చెప్పుట.

ఒక వ్యక్తి అతి మంచి, అతినమ్రత చూపిస్తే అతని అంతర్గతంలో అందుకు వ్యతిరేకమైన ప్రేరకాలు ఉంటాయని, వాటిని కప్పిపుచ్చుకొనే తంత్రాలే అతిమంచి, అతినమ్రత అని ఫ్రాయిడ్ ఉద్దేశ్యము.

**12. ఉపసంహరణ (Withdrawal):**

అవాంఛనీయ దుఃఖ పూరిత సందర్భాల నుండి ఉపసంహరించుకొనుట. కొన్నాళ్ళయినా ఆ సన్నివేశ ప్రదేశం నుండి దూరం తొలగిన మానసికంగా సర్దుబాటుకు వీలు కలుగుతుంది.

**13. తిరోగతి లేదా వ్యతిరేకత (Reversal Formation):**

మంచి ప్రవర్తన లేని అమ్మాయి తన్ను అబ్బాయిలు పీడిస్తున్నారని చెప్పడం. త్వరగా శిశువు జన్మించినపుడు భర్త భార్యను కోపగించుట.

**రక్షణ తంత్రాల ఉపయోగం :**

పైన వివరించిన రక్షణ తంత్రాలు ఒక్కొక్కప్పుడు సంయుక్తంగాను విభిన్నం గాను ఉపయోగపడతాయి.

1. రక్షణ తంత్రాలను పరిమితంగా ఉపయోగిస్తే వ్యక్తికి ఉద్రిక్తతల నుండి తాత్కాలిక ఉపశమనం కలుగుతుంది. అంటే కొంత కాలం రక్షణ కవచంగా పని చేస్తాయి. తర్వాత సమస్యకు వాస్తవ పరిష్కార మార్గాలు కనుగొని మంచి వ్యక్తిత్వాన్ని ప్రదర్శించవచ్చు.

2. సమస్యలను మనం ఎదుర్కోలేనప్పుడు వాటిని రక్షణ తంత్రాలు దమన పరుస్తాయి. దమనం వలన విషమయోజనం ఏర్పడుతుంది. సాధించలేని విషయాలకు ఆందోళన చెందడం ద్వారా వ్యక్తిలోని మానసిక శక్తి చాలావరకు ఖర్చు అయిపోతుంది. దానిని ఇతర పనులకు వినియోగించలేరు. అందువలన దమన పరచుకోవడం మంచి సాధన.

అపరిమితంగా రక్షణ తంత్రాలను ఉపయోగిస్తే వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. రక్షణ తంత్రాల వలన లాభంతో పాటు నష్టం కూడా కలదు.

## సర్దుబాటుకు రక్షణ తంత్రాల వలన నష్టం :

**రక్షణ తంత్రాల మీదే వ్యక్తులు పూర్తిగా ఆధారపడి ప్రవర్తిస్తే జీవితం చాలా కృత్రిమంగా ఉండి ప్రమాదకరమౌతుంది. ఒక్కొక్కప్పుడు రక్షణ తంత్రాలు తెలిపోయినప్పుడు అసలు విషయం బయటపడి వ్యక్తి తీవ్ర మైన మానసిక ఉద్రిక్త స్థితికి లోనై రుగ్మతలకు గురి అవుతాడు.**

**1. వ్యక్తిని సమస్యలను వాస్తవిక దృక్పథంతో అశించి పరిష్కరించనీయకుండా చేస్తాయి.**

**2. రక్షణ తంత్రాలకు బానిస కావచ్చు.**

**3. వ్యక్తికి నిజమైన తృప్తి, ఆనందం కలుగును.**

**4. మరీ ఎక్కువగా ఉపయోగిస్తే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి తీవ్రమైన మానసిక అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముంది.**

## ముగింపు:

**రక్షణ తంత్రాలను ఒక హద్దు వరకే ఉపయోగించాలి. తద్వారా ఉపశమనం పొందవచ్చు. అతిగా రక్షణ తంత్రాలను వినియోగించరాదు. అది వ్యక్తి మనుగడకే ప్రమాదం.**



# తోపులో బడి

డా. పి. విజయలక్ష్మి,
తెలుగు అధ్యాపకురాలు.

మన ముచ్చట్లలో ఈరోజు మా బడి గురించి చెప్తాను. మా బడిని తోపులో బడి అంటారు. ఈ పేరు విచిత్రంగా అనిపిస్తుంది కదా! ఎందుకంటే చింతల తోపులో మా బడి ఉండేది. చుట్టూ చింత చెట్లు, ఆ మధ్యలో బడి ఉండేది. చింతల తోపు అంటారు. కాబట్టి అక్కడ బడి ఉంది, కాబట్టి దాన్ని తోపులో బడి అనేవారు. అది అప్పర్ ప్రైమరీ స్కూల్. ఏడో క్లాస్ వరకు ఉంటుంది. ఆ రోజుల్లో ఆ స్కూలు చాలా ఘనమైనటువంటి విషయం. మా బడి చాలా బాగుంటుంది. ఆడుకోవడానికి మంచి ఖాళీ స్థలం ఉంటుంది. పెద్ద పెద్ద చింత చెట్లు ఉంటాయి. ఎదురుగా ఒక పెద్ద చెరువు. దాని పక్కనే ఇంకొక చెరువు. అలాగే స్కూలు వెనక్కి వెళ్తే పంట కాలవ. ఆ పంట కాలవ దగ్గరే ప్రకృతి కార్యక్రమాలు అన్ని. మరుగుదొడ్లు లాంటివేమి ఉండేవి కాదు కదా ! పల్లెటూరులో. అందరికీ అదే ఆధారంగా ఉండేది. తర్వాత చుట్టుపక్కల గేదెల్ని కట్టేయడానికి చావిళ్ళు, మేతవాములు, అలాగే పుల్లలు, వాములు వీటన్నింటి తోటి ఒక విధమైనటువంటి ఆహ్లాదకరమైనటువంటి ప్రశాంతమైనటువంటి ప్రదేశం.

నేను రెండో క్లాస్ వరకు వీధి బళ్ళో చదువుకున్నా. ఆ పాఠశాల గురించి నేను తర్వాత చెప్తాను. వీధి బడి నుంచి నేను మూడో తరగతిలో గవర్నమెంట్ పాఠశాలకు వెళ్లాను. అదే ఈ తోపులో బడికి వెళ్లాను. బడి అనగానే ఓ.. అని ఊహించుకోకండి. పెంకులు కప్పినటువంటి ఒక ఐదు గదులు, వరండా, పూరి కప్పు, మేదర తడికలతో ఒక నాలుగు గదులు. ఇవే ఆ స్కూలు మొత్తం ఏడు క్లాసులు ఉంటాయి. ఒకటి హెడ్మాస్టర్ గారి రూము, ఒక రూములో స్టాఫ్ మొత్తం కూర్చునే వాళ్ళు. ఒకటి, రెండు, మూడు,నాలుగు, క్లాసులు గడ్డితో కప్పినటువంటి పూరి గుడిసె లాంటి దాంట్లో ఉంటాయి. ఐదు, ఆరు, ఏడు క్లాసులు పెంకుటింట్లో ఉండేవి.

మధ్యలో ఆటస్థలం ఉండేది. అలాగే రెండు మూడు చింత చెట్లు కూడా స్కూల్ అవరణ లో ఉండేవి. కొంచెం దూరంగా ఇంకా చాలా చింత చెట్లు ఉంటాయి.

నేను మూడో క్లాసులోకి మొట్ట మొదటిసారిగా గవర్నమెంట్ పాఠశాలకు వెళ్ళాను. ఆ క్లాసు టీచర్ వెంకటేశ్వర్లు మాష్టారు. పిల్లల్ని చాలా ఆదరంగా ప్రేమగా చూసే వారు. చాలామంది దగ్గర నేను చదువుకున్నప్పటికీ కూడా ఆయన మాత్రం అంత చిన్న వయసునుంచి నాకు బాగా గుర్తుండిపోయారు. నేను ఎలుక పిల్లలా సన్నగా చాలా చిన్నగా నేను కనిపించేదాన్ని కాబట్టి నన్ను చాలా ముద్దు చేసేవారు. అదిగాక మనం కొంచెం అల్లరి బ్యాచి అలాగే చదివే బ్యాచి కూడా కదా! చదువుతున్నాము అంటే ఎంత అల్లరి చేసినా వాళ్ళకి ముద్దుగానే అనిపించేది. మనం అంతకుముందే రెండవ క్లాసుకే 20x20= 400 దాకా ఎక్కాలు వచ్చు. గుణింతాలు వచ్చు. చాల పద్యాలు వచ్చు. కాబట్టి మనం అక్కడ హీరో లెక్క అన్నమాట। అలాగా ఉండేసరికి ఆయన చాలా ప్రేమగా ఆదరంగా ప్రేమగా చూసే వారు.

అప్పటి కాలంలో గవర్నమెంట్ స్కూల్ లోకి వెళ్లి చదువుకోవడం అనేటువంటిది కూడా ఒక గొప్ప విషయం మూడో క్లాస్ కి వెళ్లి చదువుకుంటే కూడా గొప్ప విషయం లాగా ఉండేది. మా నాన్న పొలానికి వెళ్తూ వస్తూ అటు వచ్చినన్ను చూసుకుంటూ ఉండేవాడు. నాలుగో క్లాస్ అయిపోయిన తర్వాత ఐదో క్లాస్ లో ఇంగ్లీష్ చెప్పే వాళ్ళు మొట్టమొదటిసారిగా 'ఏబిసిడి'లు నేర్చుకున్నది సత్యవతి మేడం దగ్గర. ఎందుకనో ఆవిడని పిచ్చి సత్యవతి అనేవాళ్ళు. కానీ ఆవిడ మాత్రం కొంచెం తేడాగా ఉండేది. అందుకే ఆవిడ కూడా బాగా గుర్తుండిపోయారు.

తర్వాత ఆరో క్లాస్ కి వచ్చిన తర్వాత ఇక అన్ని వరుసగా సబ్జెక్ట్స్ రావడం, మాస్టర్లు మారుతూ ఉండేవాళ్ళు. నాకు బాగా ఇష్టమైన మాస్టరు తెలుగు మాష్టారు (నారాయణ మాస్టర్). నేను తెలుగు చదవాలి అని ఆలోచనకి పునాది అక్కడే పడిందేమో తెలీదు. ఆ తెలుగు మీద మమకారం మాత్రం అక్కడే ఏర్పడిందని చెప్పవచ్చు. ఆయన చాలా మంచి కథలు చెప్పేవారు మంచిగా పద్యాలు చెప్పించేవాళ్ళు మంచిగా కొత్త కొత్త రచయితలు పేర్లు

కొత్త కొత్త పుస్తకాల పేర్లు చెప్పేవాళ్ళు. అవన్నీ ఏమీ నాకు అంతగా గుర్తులేవు కానీ నాకు బాగా గుర్తున్నటువంటి పుస్తకం పేరు మాత్రం విశ్వనాథ సత్యనారాయణ గారు రచించినటువంటి వేయి పడగలు పుస్తకం. ఇది చాలా ఆశ్చర్యంగా అనిపించొచ్చు ఆరో క్లాసులోనే నాకు పుస్తకం పేరు తెలుసు. అంత చిన్న పల్లెటూర్లో తెలుగు మాస్టారు చెప్పినటువంటి పుస్తకం పేర్లు పట్టుకొని నేను కాలేజీలో చేరినటువంటి మొదటి వారంలోనే లైబ్రరీ కెళ్ళి ఆ పుస్తకం అడిగితే ఆ లైబ్రేరియన్ గా ఉన్నటువంటి మా భాను ప్రసాదు గారు చాలా ఆశ్చర్యంగా అడిగారు. ఏంటమ్మా నువ్వు ఇప్పుడే కదా పదో తరగతి రాసి వచ్చావు. వేయి పడగలు చదవాలి అని ఎందుకనిపించింది. ఎవరైనా చిన్న చిన్న పుస్తకాలు అడుగుతారు నువ్వు ఏంది రావడం రావడం ఈ పుస్తకం అడుగుతున్నావు అంటే నాకు ఆరో క్లాసులో చదవాలి అనే కోరిక కలిగింది సార్ అని చెప్పా. అది ఇప్పుడే అర్థం కాదమ్మా రెండవ సంవత్సరంలో ఇస్తాను అన్నారు. తర్వాతచదివాను . అది వేరే విషయం అంటే ఎందుకు చెప్తున్నాను అంటే వేయి పడగలు అనేటువంటి పుస్తకం గురించి పునాది అక్కడ పడింది. తెలుగు చదవాలనే పునాది కూడా అక్కడే పడి ఉండ వచ్చేమో!

ఆ తర్వాత ఏడో క్లాస్ కి వచ్చిన తర్వాత చాలామంది వచ్చేవాళ్ళు లెక్కలకి వేరేగా ఇంగ్లీష్ కు వేరేగా సైన్స్ కి వేరే గా వచ్చే వారు. పొద్దున్నే 9:30 కి అన్నం తినేసి ఒక గుడ్డ సంచిలో నాలుగు పుస్తకాలు ఒక పలక వేసుకొని పరిగెత్తడం అలాగే రెండవ బెల్ కొట్టినప్పుడు ప్రార్థనా గీతం పాడడం తర్వాత ఆ బడిలో పాఠాలు చెప్తే అది నేర్చుకోవడం, ఇంటర్వెల్ అదే అవుట్ బిల్ అనేవాళ్ళం మేము అవుట్ బెల్ కొట్టంగనే బడి వెనక కాలవ గట్టుకు పరిగెత్తడం, అలాగే గేదెలు ఎద్దులకూ అన్నీచావిళ్ళు ఉంటాయి కదా అక్కడ ఏదన్నా చిన్న చిన్న దూడలు ఉంటే ఆడుకోవడం మళ్ళీ బెల్ కొట్టేసరికి పరిగెత్తుకుంటూ వచ్చి క్లాసు లో కూర్చోవడం ఇది దినచర్య.

బడిలో మధ్యాహ్న భోజన పథకం ఉంటున్నప్పటికీ కూడా ఎప్పుడు తినలేదు. ఇంటికే వెళ్ళేదాన్ని. కాని నాకు బళ్ళో తినాలి అని బాగా కోరిక ఉండేది. కానీ అమ్మ వాళ్లు

ఒప్పుకునే వాళ్ళు కాదు. సరైనవి పెట్టరు వద్దు అనేవాళ్ళు.  అప్పుడప్పుడు బళ్ళో పులిహోర చేసేవాళ్ళు ఆ రోజు మాత్రం పిల్లలందరికీ పండుగే. పులిహోర కోసం చింతపండు పిసకడం, కరివేపాకు దుయ్యడం లాంటి పనులు చేసి అక్కడే తినేవాళ్ళం. అది మాత్రం మరిచిపోలేని అనుభూతి. సాయంత్రం పూట పాలపిండి అని ఇచ్చేవాళ్ళు.  ఆ పాలపిండి నీళ్లు కలిపి అక్కడే తాగమనేవాళ్ళు కానీ కొన్ని రోజులు తర్వాత ఏం చేశారు ఆ పాల పిండి గ్లాసుల్లో ఇవ్వడం మొదలుపెట్టారు.  ఆ పాల పిండిలో ఒక వెరైటీ ఉండేది ఏంటి అంటే పాల పిండిలో పంచదార కలిపి ఇచ్చేవాళ్ళు  మళ్లీ మనం పంచదార తెచ్చుకునే అవసరం లేదు తియ్యగా ఉండేది కదా అందువల్ల ఆ పాల పిండిని మాత్రం చాలా ఇష్టంగా తినే వాళ్ళం. ఇంటికి తీసుకెళ్ళి అమ్మ వాళ్లకు పెట్టేవాళ్ళం. అది చాలా సరదాగా అనిపించేది.

ఇంకొక విషయం చెప్పాలి ఏంటి అంటే మీకు ముందే చెప్పాను కదా చింతలతోపులో బడి ఉంటుంది అని. ఆ చింతల తోపే స్మశానం కూడా. బడి పక్కనే స్మశానం ఉంటుంది. బడి పక్కనే స్మశానం అనడం కంటే స్మశానం లోనే బడి ఉంది  అనాలి. అయితే ఊర్లో ఎవరన్నా చచ్చిపోతే పిల్లలకి బాగా పండగ. ఇది చాలా నవ్వొచ్చే విషయం  అనిపిస్తుంది కదా! ఎందుకు అంటే ఊళ్లో ఎవరన్నా చచ్చిపోయినప్పుడు ఆ శవాన్ని తీసుకురావడానికి మొదలు పెట్టగానే ఎవరో ఒకళ్ళు సైకిల్ వేసుకొని స్కూల్ దాకా వచ్చేవాళ్ళు. శవాన్ని తీసుకురావడం మొదలవుతుంది కాబట్టి పిల్లల్ని వదిలి పెట్టండి అని చెప్పడానికి వస్తాడు. మాకు అది ఫస్ట్ నుంచి తెలుసు కాబట్టి మేము రెడీగా ఉండేవాళ్ళం. వెంటనే  ఇంటి బెల్లు కొట్టేశావాళ్ళు.  ఒక ఐదు ఆరు మంది  అందరం కలిసి ఆ శవం వచ్చే దారిలో కాసుకొని నుంచొనేవాళ్ళం. మా స్కూల్ నుంచి వచ్చిన కొంచెం దూరంలో చెరువు కట్టకి ఇవతల ఒక పాడు పడ్డ బావి  ఉండేది అది ఇప్పుడు లేదు. ఆ బావి దగ్గర  ఈ శవాన్ని దింపి ఒకసారి అతని పేరు  చెవులో పిలవడం అనేది జరిగేది. మేము పిల్లలము కదా  జనం మధ్యలో నుంచి వాళ్ళని తోచుకొని తోసుకొని వెళ్లి ఆ శవం దగ్గరలో నుంచొని పేరుతో పాటు తాత మామ్మ వంటి వరుసలు పెట్టి పిలిచే వాళ్ళం. పెద్దవాళ్ళు కసురుకొని పంపేసే వాళ్ళు. సాయత్రం ఇంటికి వెళ్ళే సరికి మనం చేసిన

కోతిపనులు అన్ని విని బదితేపుజకు అమ్మ రడిగా ఉండేది. మల్లి ఎప్పుడైనా శవం దగ్గరకు వెళతావా అంటూ వీపు విమానం మోత మోగించేది.

ఇంకా బాగా జ్ఞాపకం ఉన్న విషయం ఏంటి అంటే తెలుగు మాస్టారు 'సత్య రాజా పూర్వదేశ యాత్రలు' అనేటువంటి ఒక పాఠ్య భాగంలో లిల్లీపుట్స్ గురించి చెప్పారు. లిల్లీపుట్స్ గురించి చెప్పినప్పుడు వాళ్లు మన చిటికెన వేలంత ఉంటారు అని ఏదో ఉదాహరణ పాఠం కూడా చెప్పారు. మొత్తం గుర్తులేదు. ఇక అప్పటి నుండి నేను వాళ్ళు ఎక్కడ ఉంటారు ఎక్కడ ఉంటారు? అంటూ తెలుగు మాష్టారిని విసిగించే దాన్ని. దానికి ఆయన మన కింద ఒక లోకం ఉంటుంది ఆ లోకం పేరు పాతాళలోకం ఆ లోకంలో ఉంటారు అని చెప్పారు. పాతాళ లోకంలో ఉంటారా మరి పాతాళ లోకానికి మనం ఎలా వెళ్లాలి అని అంటే అది మనం వెళ్ళడానికి వీలు అవ్వదు అని చెప్పినా ఊరుకోం కదా మనం ఒకటే వేదిస్తే పాపం అది ఆయన మా బాధ భరించలేక చిటికెన వేలు తోటి వేలంత లోతు గోతి తీస్తే ఆ గొయ్యిలో నుంచి లిల్లీపుట్స్ వస్తారు అని చెప్పాడు. చెప్తే మేము చేసాం బాగా నీళ్లు పోసి నానబెట్టేసి టకటక తీసేస్తే లిల్లీపుట్స్ రాలేదు అని వెంటనే క్లాసులోకి పరిగెత్తుకుంటూ వెళ్లి చెప్పాను. అలా కాదు గట్టిగా ఉన్నటువంటి నేలమీద ఈ చిటికెన వేలు మాత్రమే ఉపయోగించి చిటికెన వేలంతా గుంట తీస్తే దాన్లో నుంచి లిల్లీపుట్స్ వస్తారు అని చెప్పాడు. ఆ వయసుకి అది తీయడానికి వీలవుతుందా లేదా అని ఆలోచన ఉండదు కదా వేలు తోటి ఈ గుంటని తవ్వడం మొదలు పెట్టేశాం. చింతల తోపు కదా నేల గట్టిగా ఉంటుంది కదా! ఎంతతవ్వినా అంగుళం కుడా తవ్వ గలిగే వాళ్ళం కాదు. ఏడో క్లాసు అయిపోయేదాకా గుంట తవ్వుతూనే ఉన్నాం కానీ ఏ రోజు లిల్లీపుట్స్ కనిపించలేదు అది బాధ కలిగించినప్పటికీ కూడా మరపురా నటువంటి ఒక తీయని అనుభూతి.

ఇంకొకటి కూడా చెప్పాలి కోతి కొమ్మచ్చ ఆట ఆడడం. మగ పిల్లలతోటి సమానంగా చింత చెట్లెక్కి కోతి కొమ్మచ్చాటఆడటం. మపిల్లల్లాగా ఆ ఆటలేంటి అంటూ రోజూ దెబ్బలు తినడం. అలాగే చింతకాయలు కోసుకొని తినడం. రెండు చెరువులు ఉన్నాయి కదా రెండు

చెరువుల్లో ఒక చెరువులో నీళ్ళు ఎండిపోయాక ఇంకో చెరువులో నీరు బయటకు పెట్టి చేపలు పట్టి చెరువు బాగు చేసి మళ్లీ కొత్త నీళ్లు పెట్టావాళ్ళు. ఇది ప్రతి సంవత్సరం జరుగుతూ ఉంటుంది ఆ చెరువులో వచ్చిన బురద కొంచెం గట్టి మట్టిని తీసుకొని చిన్న చిన్న వస్తువులు ఎద్దుల బళ్ళు ఇలాంటివి చేసుకొని ఆడుకునేవాళ్ళం. తర్వాత అన్నింటికన్నా గొప్ప విషయం ఏంటంటే ఆ చెరువులో ఈ కాయ్ చిప్పలు(ఆల్చిప్పాలను మాకు అలా అనేవారు) దొరికేవి. వాటిని చిన్న చిన్న గవ్వలు, శంకువులు ఏరుకొని సంచిలో వేసుకొని వెళ్లే వాళ్ళం. వంట మొత్తం ఆరోజుల్లో కట్టెల పొయ్యి మీదే చేసేవాళ్ళు. పాలు బాగా మరగ కాచే వాళ్ళు. అడుగున అంటుకున్నది గీరి కడగడానికి ఈ ఆల్చిప్పలను వాడేవారు. అందుకే మేము ఏరుకేల్లినవి చుట్టుపక్కల అందరికి పంచేవాళ్ళం. పెద్ద ఆల్చిప్పలలో పచ్చడి లాంటివి పెట్టి గిన్నెల్లాగాకుడా వాడుకొనేవారు. ఆ సంతోషాలు ఇప్పుడు ఎంత వెతికినా కుడా మనకు దొరకవు.

తర్వాత కొచ్చేసరికి నాకు బాగా గుర్తుంది అంటే 7 క్లాస్ లోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ కి వెళ్ళడం. సింగారావు గారని మాకు హెడ్మాస్టర్ గా వచ్చారు. ఆ మాస్టర్ ఇంగ్లీష్ చెప్పే వాళ్ళు. ఈ సింగరావు గారు లెక్కలు చెప్పే వాళ్ళు. ఈయన ఇంట్లో ప్రైవేట్ పెట్టారు. ప్రైవేటుకి ఐదు రూపాయలు ఇవ్వాలి నెలకి. ఆ ప్రైవేట్ కి అందరూ తప్పనిసరిగా వెళ్లాలి ఏడో క్లాసు వాళ్ళు అనేటువంటిది ఒక నియమం పెట్టేసారు. వెళితే అక్కడ వాళ్ళింట్లో చెప్పేది నాకు నచ్చేది కాదు. ఎందుకంటే ఆయన చెప్పరు. వాళ్ళ భార్య అలాగే వాళ్ళ కూతురు వాళ్ళ మేనకోడలు చెప్పేవాళ్ళు. అయితే నాకు అది పెద్దగా నచ్చలేదు. నచ్చలేదు అనేదానికన్నా గాని నాన్న ఇబ్బందిపడి ఇచ్చె ఐదు రూపాయలు ఇచ్చి ప్రైవేట్ చదువుకోవడం అవసరమా? ఎందుకంటే ఆ ఎంత మనం చదివినా ఏడో క్లాస్ తర్వాత చదివించము అనేటువంటిది అప్పటికే ఇంట్లో నిర్ణయాలు జరిగిపోతాయి ఆడపిల్లలందరికీ. అందువల్ల అయిదు రూపాయలు ఇచ్చి ఏం చదువుతానులే అని చెప్పేసి మానేశాను. మానేసి తర్వాత నాన్న మీద ఆయన చాలా ఒత్తిడి పెట్టారు. మీ అమ్మాయి ప్రైవేటుకు రావట్లేదు 7వ క్లాస్ పాస్ అవ్వడం కష్టం బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నాయిఅని. అయితే నాన్న కూడా నన్ను ఒకటి రెండు సార్లు అడిగితే నాన్న! వాళ్ళు బాగా చెప్పటం లేదు నేను అందుకనే వెళ్ళటం లేదు అనేదాన్ని ఐదు రూపాయలు ఇయ్యాల్సి

వస్తుందని వెళ్ళలేదు అని చెప్పే దాన్ని కాదు. నాన్నకూ కూడా అది అర్థం అయి ఉంటుంది. అందుకే పెద్దగా ఏం పట్టించుకోలేదు. ఒక నెల వెళ్లాను ఆ నెలలో ఐదు రూపాయలు ఇవ్వలేదు. వెంటనే ఇవ్వలేక పోయినందుకు రెండు రోజులు నన్ను నిలబెట్టింది. అలాగే నాన్నగారు బయట ఎక్కడో కనిపిస్తే ఆయన్ని ఏంటి ప్రైవేట్ ఫీజు 5 రూపాయలు పంపించలేదు అని రెండు మూడు సార్లు అడిగారు అని అమ్మ నాన్నబాధపడుతూ చెప్పుకుంటే నేను విన్నాను. అప్పటి నా స్థితి అలాంటిది కాబట్టి ఎందుకు వాళ్ళను ఇబ్బంది పెట్టడం నేను ఎడో క్లాస్ పాస్ అయినా పైన చదువుకోలేను కదా అందరూ ఆడపిల్లల్లాగా నేను కూడా మానేస్తాను కదా అనేటువంటి దృష్టి తోటి ఐదు రూపాయలు మిగులుతాయి అని నేను ఆ రోజు మానేశాను. సరే అని స్వంతగానే చదువుకొని అనంతవరప్పాడు హైస్కూల్ కి వెళ్లి పరీక్షలు రాశాను. తర్వాత ఇక దాని గురించి మర్చిపోయా. ఎందుకంటే మనకి లెక్కలు రావు కాబట్టి పాస్ అవుతామా లేదా తెలియదు దానికి తోడు ప్రైవేట్ కి రాలేదు కాబట్టి అందరూ పాస్ అవుతారు మీ అమ్మాయి తప్పుతుందిఅంటూ ఉంటే నిజమేనేమోలే అనుకునేదాన్ని నేను కూడా.

మీకు ఒక విచిత్రమైన విషయం చేస్తాం మీలో చాలామంది కూడా ఇలాగే ఆలోచించి ఉంటారు. ఇప్పుడు కూడా కొంతమంది చేస్తూ ఉంటారు కదా ఒక పువ్వు తీసుకుని రేకలు తుమ్ముతూ పాస్ అవుతాను తప్పుతాను పాస్ అవుతాను తప్పు తాను అలా అనుకుంటూ ఉంటాం కదా అలా అనుకునేదాన్ని. అలాగే ఒక పంపు కింద బిందెతో నీళ్లు పడుతూ నేను 10 అంకెలు లెక్కపెట్టే లోపు గనుక ఈ బిందె నిండితే నేను పాస్ అవుతాను నిండక పోతే నేను తప్పుతాను అనుకునేదాన్ని. అది అమాయకత్వమో తెలియని తనమో తెలియదు. అప్పుడే బాగా తలనొప్పి వచ్చేస్తుంది అంత భయంకరమైన తలనొప్పి ఎందుకు వచ్చిందో తెలియదు ఆరోజు హాస్పిటల్ కి వెళ్ళాము ఉదయం వెళ్తే సాయంత్రం వరకు పట్టింది ఆయన కళ్ళజోడు రాశాడు ఇప్పటి రోజుల్లో కళ్ళజోడు పెట్టుకోవడం అంటే విచిత్రం ముసలోళ్ళు తప్ప ఎవరూ పెట్టుకోరు. అనుకునేవాళ్ళు డాక్టర్ కళ్ళజోడు రాసిచ్చాడు. సాయత్రానికి ఇంటికి వచ్చాము. ఇంటికి వచ్చేసరికి ఇంటిదగ్గర బోల్డంత మంది జనం ఉన్నారు. ఏంటి ఇంత మంది జనం

ఉన్నారు? ఇంట్లోకి వచ్చేటప్పుడు అందరు విచిత్రంగా చూస్తున్నారు మమ్మల్ని. ఇంట్లోకి వచ్చేసరికి మా హెడ్మాస్టర్ గారు ఆదం మాస్టర్ గారు, వెంకటేశ్వర్లు మాస్టారు, నారాయణ మాస్టారు కూడా కూర్చొని ఉన్నారు. అప్పుడు కుర్చీలు పాడు ఏం లేవుగా మంచాల మీద దుప్పట్లు వేస్తే అదేదో అతిథిలాగా కూర్చుని ఉన్నారు. ఏంటి వీళ్ళందరూ వచ్చారు మా ఇంటికి? అని ఆశ్చర్యపోతూ నేను నుంచుంటే వెంకటేశ్వర్లు మాస్టారు నన్ను దగ్గర తీసుకొని బంగారు తల్లి నువ్వు మన స్కూల్ ఫస్ట్ వచ్చావు ఏడో క్లాస్ లో అని చెప్పాడు. అప్పుడు నేను అమాయకంగా నేను పాస్ అయ్యానా? అని అడిగాను. ఏంటే పిచ్చి తల్లి నీకు మన స్కూల్ అందరిలోకి ఫస్ట్ మార్క్ వచ్చింది తెలుసా? అందుకే సార్ వాళ్ళు అందరూ వచ్చారు అన్నారు సంతోషంగా. మా నాన్న ఎవరెష్టు శిఖరమెక్కినంత సంతోషంతో ఉన్న ఆయన ముఖం నాకు ఇప్పటికీ గుర్తుంది. నా దగ్గరికి ఎవ్వరూ ఇలా వచ్చి కూర్చొని మాట్లాడలేదు. నన్ను ఎప్పుడు ఎవరో ఒకరు పిలిచి మాట్లాడుతూ, పిలిపించి మాట్లాడుతుంటారు. ఈరోజు పెద్ద పెద్ద వాళ్ళు చదువుకున్న వాళ్ళందరూ నా ఇంటికి వచ్చి నన్ను వాళ్ళ పక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడుతున్నారు. నా కూతురు చదవడం వల్ల అని చాలా సంవత్సరాలు అందరికి చెప్పి సంతోషపడే వాడు. నా పిల్లలు పుట్టాక వాళ్లకు కుడా చెప్పేవాడు. ఆ సంతోషంలోనే నన్ను పక్క ఉరిలో ఉన్నా హైస్కూల్ లో 8 వ తగతిలో చేర్చాడు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. బడిలో 7వ తరతి ఫస్ట్ వచ్చిన వాళ్ళ పేరు, నాన్నాపేరు స్కూల్ లో ఒక బోర్డు మీద ప్రతి సంవత్సరం రాసేవాళ్ళు. నాపేరు నాన్నాపేరు కూడా రాసారు. ఆ పేరు చూడడం కోసం మాకు అటువైపు పొలాలు లేకున్నానాన్న వారానికి ఒక్కసారైనా ఆ స్కూల్ వైపునుంచి వెళ్ళేవారు.

ఇవండీ..... మా తోపులోబడి ముచ్చట్లు.



# తెలుగు భాష

జి.వి.యస్. ప్రణయిణీదేవి,
కంప్యూటరు సైన్స్ అధ్యాపకురాలు.

కోట్ల మందికి సొంతం అయినా మాట్లాడడానికి సిగ్గుపడే భాష,
సంవత్సరానికి ఒకసారి ఉత్సవాలు జరిపి మిగతా రోజులన్నీ మూలన పడేసే భాష
ప్రవృత్తిగా తప్ప వృత్తిగా మార్చుకోవడానికి ధైర్యం చాలని భాష
ఒకప్పుడు కృష్ణదేవరాయల మకుటంలో మణిలా వెలుగొంది,
ఇప్పుడు వెలవెలబోతున్న భాష

రోజుకి పదుల్లో పదాలు కనుమరుగైపోతున్న భాష
తన వైభవాన్ని మనతోపాటు
తను కూడా మర్చిపోయే రోజులు వచ్చేశాయని
బాధపడుతున్న భాష

అసలు ఎక్కడుంది నా తెలుగు భాష !!??

తనని (తెలుగు భాషను) ఉత్పల చంపకమాలలతో
మళ్ళీ అలంకరించడానికి ఏ నన్నయో, తిక్కనో
తిరిగి మళ్ళీ పుట్టకపోతారా.....!
కంద సీస పద్యాలతో అభిషేకించడానికి
ఏ శ్రీనాథుడూ, పాల్కురికి సోమనాథుడో
పరిగెత్తుకు రాకపోతారా....!
తేటగీతి పద్యాల మధురిమ తేనె వలె ఉందని
గుర్తించే తరం మళ్ళీ రాకపోతుందా......!

ఓహో.... కిన్నెరసాని అని నది నడకలు వర్ణించే విశ్వనాథ

ఊర్వశి అంటూ భావ కవిత్వంతో వాపోయే కృష్ణశాస్త్రి

పదండి ముందుకు పదండి తోసుకు అంటూ

గేయ కవిత్వంతో ప్రపంచాన్ని మేలుకొలిపిన  శ్రీ శ్రీ

వీళ్లందరి జాడ దొరక్క పోతుందా....!

తనని మళ్లీ అందరికీ చేరువయ్యేలా

ఏ గురజాడో ఏ గిడుగు రామ్మూర్తో కృషి చేయకపోతారా .....?

అని వెర్రి ఆశలతో, తన అస్తిత్వాన్ని

పూర్వపు జాడలని వెతుక్కుంటూ

రాజమహేంద్రవరపు వీధుల్లోనో

హంపి నగర దారుల్లోనో

రాయలసీమ కొండల్లోనో

ఓరుగల్లు ప్రాకారాల చుట్టూనో

పరుగులు పెడుతూ ఉంటుంది బహుశా ....



# The Contribution Of Vandana Shiva to "Ecofeminism"

**Maddela Anusha,**
**BA(TTM)**


## Introduction:-

"Eco feminism "also called ecological feminism, a branch of feminism that examines the connections between "women and nature ".

It's name was coined by French feminist "Françoise d'Eaubonne" in 1974.

## About the Author:-

Vandana Shiva is a prominent Indian eco-feminist, thinker and activist. According to Shiva, women and nature have an intricate and intimate relationship




Vandana Shiva is born on November 5,1952, Dehradun, Uttaranchal, now Uttarakhand, India. She is an Indian social activist. She is the founder of the

"Research foundation for science, Technology and Ecology, Navadhanya, Baja Vidyapeeth, Earth University, Uttarakhand in India". She completed her PhD on the hidden variables of non locality in "Quantum Theory" from the University of Western "Ontario Canada."

The recipient of many awards including the "Right livelihood Award" the alternative Nobel prize under "Sydney peace prize, "she has been named among the top 5 most important people in Asia by Asia week. She has been a member on the board of the International forum and Globalization, and member of the executive committee of the world future council.

## Objectives of the study:-

Vandana Shiva, as a prominent ecofeminist scholar and activist, shares many of




the objectives of ecofeminism in her work. Some of the key objectives that Vandana Shiva focuses on include:

1. **Recognizing the Interconnectedness:**

Shiva aims to highlight the interconnectedness between the exploitation of women and the environment. She emphasizes that both are deeply intertwined and that addressing one requires addressing the other.


2. **Challenging Patriarchal Systems:**

Shiva seeks to challenge patriarchal systems that perpetuate gender inequality and environmental degradation. She believes that dismantling these systems is crucial for achieving social and ecological justice.

3. **Promoting Seed Sovereignty:**

Shiva's work on seed sovereignty aligns with the objectives of ecofeminism by advocating for the rights of farmers to save, exchange, and use their own seeds. She emphasizes the importance of traditional seed varieties and the role of women as seed keepers.

4. **Advocating for Sustainable Agriculture:**



Shiva promotes sustainable agriculture practices that respect the Earth's ecosystems and prioritize biodiversity conservation. She emphasizes the role of women in sustainable farming and the importance of local and organic food systems.

5. **Empowering Marginalized Communities:** Shiva's work aims to empower marginalized communities, particularly women, by recognizing their knowledge, agency, and contributions in sustainable development and environmental activism.

Overall, Vandana Shiva's objectives within ecofeminism align with challenging patriarchal systems, promoting environmental justice, sustainable agriculture, and empowering marginalized communities.

**Contribution of Vandana Shiva to feminism:-**

Vandana Shiva has made significant contributions to Eco feminism. In a nutshell, ecofeminism is a movement that explores the connections between women and the destruction of the environment.

As per the history, it dates back to the 1970's when scholars and activists started highlighting the interconnectedness of gender,nature, social justice.

Some of Vandana Shiva's contributions to Ecofeminism.

Here are few key points:

1. **Biodiversity Conservation:-**



Vandana Shiva has been a strong advocate for the conservation of biodiversity. She believes that preserving diverse ecosystems is crucial for the well-being of both the environment .

**2.Sustainable Agriculture:**



Shiva has emphasized the importance of sustainable agricultural practices that promote ecological balance and protect farmers' rights. She has

worked to raise awareness about the negative impacts of industrial agriculture and the benefits of organic farming.

**3.Seed Sovereignty:**

Another significant contribution by Shiva is her work on seed sovereignty. She has fought against the corporate control of seeds and the use of genetically modified organisms (GMOs), advocating for farmers' rights to save, exchange, and use traditional seeds.

4.Women's Empowerment:



Vandana Shiva has highlighted the vital role of women in sustainable development and environmental protection.She has emphasized the need to address gender inequalities and empower women to become agents of change in their communities.

Vandana Shiva authored two books on Eco feminism:-

Staying Alive:-

-women, Ecology and survival in India in 1988.

Ecofeminism:-

-co authored with Maria Mies in 1993.

Vandana Shiva awards:

Vandana Shiva has received many awards for her activism and scholarship. Here are some of her notable awards.

- Right Livelihood Award (1993)

- Sydney Peace Prize (2010)

- Mirodi Prize (2016)

- Fukuoka Asian Culture Prize (2012)

- Honorary doctorates from universities in the US, Canada, Australia, and Europe

- Thomson Reuters award for Environmental Hero of the Year (2014).

-Calgary pace  price in (2006)

-Golden plant Award (1997)

-Earth Day International Award (1993)

-golden Ark of Netherlands (2012)

-Save The World Award (2016)

**Conclusion:-**

Vandana Shiva's contributions to ecofeminism have been significant and impactful. Her work has brought attention to the interconnectedness of gender oppression and environmental degradation, highlighting the need for a holistic approach to addressing these issues.

One of the key conclusions drawn from Shiva's work is the recognition that women play a vital role in environmental sustainability and social justice. She emphasizes the knowledge and practices of women, particularly in the areas of sustainable agriculture, seed sovereignty, and community empowerment.

Shiva's work also underscores the importance of challenging patriarchal systems and advocating for the rights of marginalized communities. By centering the voices and experiences of women, she highlights the need for gender equality as a fundamental aspect of achieving environmental justice.

Overall, Vandana Shiva's contributions have helped shape and advance the field of ecofeminism, highlighting the interconnectedness of gender and the environment, and advocating for a more equitable and sustainable world.



# చురుకైన వెంకయ్య, సోమరిపోతు సీతయ్య

వి. ఆకాంక్ష

బి.కామ్, మొదటి సంవత్సరం (ఎ.టి)

అనగనగ ఒక ఊరు, ఆ ఊరిలో ఇద్దరు కూరగాయల వ్యాపారస్తులు ఉన్నారు. వెంకయ్య కష్టజీవి. సీతయ్య సోమరిపోతు. వెంకయ్య త్వరగా లేచి కూరగాయలు అమ్మడానికి వెళ్ళేవాడు. సీతయ్య మధ్యాహ్నం లేచి కూరగాయలు అమ్మడానికి వెళ్ళేవాడు. ఇద్దరికి మంచి లాభం వస్తుంది, వెంకయ్యకు, సీతయ్యకు పెళ్ళిళ్ళు అయాయి. వెంకయ్య భార్య చురుగ్గా పని చేస్తుంది, సీతయ్య భార్య, సీతయ్యలాగే సోమరిపోతు. ఏ పనీ చేసేది కాదు, ఎప్పటిలాగే వెంకయ్య త్వరగా లేచి కూరగాయలు అమ్మడానికి వెళ్ళాడు, సీతయ్య మధ్యాహ్నం లేచి వెళ్ళేవాడు. ఎండాకాలం రావడం నల్ల వెంకయ్య అమ్మేటప్పుడు కూరగాయలు మంచిగా ఉండేవి, కానీ సీతయ్య కూరగాయలు మధ్యాహ్ననికి పాడయిపోయేవి. వెంకయ్యకు మంచి లాభం వచ్చేది. సీతయ్యకు మంచి లాభం వచ్చేది కాదు. అది గమనించి అయిష్టంగానే సీతయ్య కూడా త్వరగా లేచి కూరగాయలు అమ్మడం మొదలుపెట్టాడు. ఒక రోజు వెంకయ్య, సీతయ్యల కూరగాయలు బండి కింద పడిపోయాయి. వెంకయ్య భార్య ఆ కూరగాయలను తీసుకొని, వాటిని నాటి, రోజూ నీళ్ళు పోసింది. సీతయ్య భార్య ఆ కింద పడిన కూరగాయలను పారేసింది. కొన్ని రోజుల తర్వాత వెంకయ్య భార్య నాటిన కూరగాయలలోని విత్తనాలు మొలకెత్తాయి. క్రమంగా పెరిగి బాగా కాశాయి. వెంకయ్య అన్ని కూరగాయలతో కలిపి, వాళ్ళ ఇంట్లో కాసిన కూరగాయలు కూడా అమ్మాడు. ఎప్పటి కంటే ఈసారి ఎక్కువ లాభం వచ్చింది. కానీ, సీతయ్యకు మాత్రం ఎప్పటి లాగే తక్కువ లాభం వచ్చింది.

నీతి : కష్టపడి పని చేస్తే మంచి ఫలితం వస్తుంది.

**Sk. Nasreen,**
**II B.Sc (MPCS)**

## میر تقی میر

## غزل

سبز ہوتی ہی نہیں یہ سر زمیں
تخمِ خواہش دل میں تو بوتا ہے کیا

تشریح:

شاعر کہتا ہے کہ دنیا میں کبھی کسی کی تمام خواہشات کبھی پوری نہیں ہوتیں۔ خواہشات کا سلسلہ کبھی ختم نہیں ہوتا۔ اس لیے اسی میں بہتری ہے کہ دل میں خواہش کا بیج نہ بویا جائے۔ دل کی زمین میں خواہشات کی تخم ریزی ثمر آور نہیں ہو سکتی۔ دل کی زمین مشکلات اور مصیبتوں سے اتنی اور بنجر ہو چکی ہے کہ دل میں خواہش کا ارادہ بھی مناسب نہیں کیوں کہ دل کی زمین سرسبز و شادابی کا اثر کھو چکی ہے۔

Sk. Nasreen
II B.Sc (MPCs)
22302035

# ఇద్దరు మిత్రుల కథ

ఎమ్. లక్ష్మి

బి.కామ్, మొదటి సంవత్సరం (ఎ.టి)

అనగనగా ఒక ఊరిలో రాము, రవి ఉండేవారు. వారు మంచి మిత్రులు. రాముకు కిరాణా అంగడి ఉంది. అతడికి వ్యాపారం మీదనే దృష్టి. ఉదయం అంగడికి వెళితే రాత్రికే తిరిగి వచ్చేవాడు. సరిగా అన్నం కూడా తినేవాడు కాదు. ఇది గమనించిన అతడి తల్లి అతడిని మందలించింది. ఇక అంగడిని మూసివెయ్యి. మనం చాలా సంపాదించుకున్నాము, చాలు అన్నది. అప్పుడు రాము తన అంగడిలో పని చేసేవారు రోడ్డున పడతారు అని అందుకు ఒప్పుకోలేదు. అది నిజమే కాని నువ్వు నీ ఆరోగ్యం కూడా చూసుకోవాలి కదా! అన్నది అతడి తల్లి. రాము నవ్వి అమ్మా! సంపాదన ఒక వ్యసనం. ఒకసారి డబ్బు పిచ్చి పుడితే అది తగ్గదు అన్నాడు. రాము వాళ్ళ అమ్మ రవి గురించి గుర్తు చేసింది. పక్క ఇంట్లోనే ఉండే రవి కూలి పని చేసుకొని సాయంత్రానికి ఇంటికి వచ్చి తన కుటుంబంతో సంతోషంగా గడుపుతాడు అని చెప్పింది.

రాము రవిని తన ఇంటికి పిలిచి తనకు కొంత డబ్బు ఇచ్చి ఇలా చెప్పాడు. నువ్వు ఈ డబ్బు తీసుకొని మంచి వ్యాపారం చేసుకో. నువ్వు కూలి పనికి వెళ్ళకు అని చెప్పాడు. రవి ఇంటికి వెళ్లి ఆ డబ్బు ఎక్కడ పెట్టాలి? ఆ డబ్బుతో ఏమి చేయాలి అని ఆలోచించాడు. ఆ డబ్బు తన ఇంటికి వచ్చినప్పటినుండి రవికి నిద్ర లేదు. ఆకలి లేదు. ఆ విషయాన్ని ఇంట్లో వాళ్ళు గమనించి ఆ డబ్బు మనకు వద్దు. కూలి పనికి పోయినా సాయంత్రం ఇంటికి వచ్చి సంతోషంగా ఉండేవాళ్ళం. ఈ డబ్బు వచ్చినప్పటినుండి నీకు మనశ్శాంతి లేదు అని చెప్పారు. వెంటనే రవి ఆ డబ్బును రాముకు తిరిగి ఇచ్చి 'నాకు ఈ డబ్బు వద్దు. నువ్వు ఈ డబ్బు ఇచ్చినప్పటినుండి నాకు మనశ్శాంతి లేదు అని చెప్పాడు.

అది చూసి ఆశ్చర్యపోయిన రాము అతిగా సంపాదించడం కంటే ఆనందంగా, ఆరోగ్యంగా జీవించడం ముఖ్యం అని చెప్పిన తల్లి మాటలలోని పరమార్థాన్ని గ్రహించాడు.

# సురవరం ప్రతాపరెడ్డి

కె. సత్యవతి
II B.Sc (M.CC.CS)

తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి. 1896 మే 28 న, మహబూబ్ నగర్ జిల్లా లోని ఇటిక్యాలపాడు గ్రామం లో జన్మించారు. పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా, రచయితగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్య సామాన్యమైనది.

తెలంగాణలో కవులే లేరనే నిందా వ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గంథ రూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలుగు, హిందీ, ఉర్దూ సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులు,

గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా 'భారతి' సాహిత్య పత్రిక, 'ప్రజావాణి' పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, గ్రంథాలయోద్యమము ఇతని ఇతర ముఖ్య రచనలు.

1) నిజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం వారు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి యెనలేని కృషిచేశారు.

2) జీవిత చివరి దశలో రాజకీయాలలో ప్రవేశించి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఈ ప్రతిభాశాలి 1953 ఆగష్టు 25 న, మహబూబ్ నగర్ జిల్లా లోని బోరవెల్లి గ్రామంలో మరణించారు.

తెలుగు జాతికి ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కుండా స్థానం పొందింది. 1955 లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు లభించింది.

# నీలి కళ్ళు

దీపిక, స్వాతి
I B.Com, II Sem.

మాకు నచ్చిన అనువాద పుస్తకం పేరు నీలి కళ్ళు. కృతి కర్త ఫ్రెంచ్ రచయిత బాల్జాక్, అనువాదకులు బెల్లంకొండ రామదాసు. బాల్జాక్ 19వ శతాబ్దంలో జీవించిన మహా రచయితలలో ఒకరు. దాదాపు 100 రచనలు చేశారు కథలు నాటకాలు నవలికలు, వ్యాసాలు రచించారు ఫ్రెంచి సామాజ జీవితాన్ని చిత్రంచాలని వారు ఆశయంగా పెట్టుకున్నారు. వీరు యూరోపియస్ సాహిత్యంలో వాస్తవిక వాదాన్ని ప్రవేశ పెట్టారు. నిత్యం పన్నెండు గంటలకు పైగా రచనా వ్యాసంగం లో మునిగిపోయి, ఆరోగ్యం కోల్పోయి యాభై ఏళ్లకే మరణించారు. ఆర్థిక సమస్యలు, ఇరవై ఏళ్లు ప్రేమించి, వివాహమాడిన భార్య అయిదు నెలలలోపే చనిపోవడం ఆయన జీవితంలో విషాదాలు.

పారిస్ నగరం లోని అన్ని పార్శ్వాలను కాచి వడాపోశారు. నీలికళ్ళు నవలలో పారిస్ నగరంలో ఆయా వర్గాల బ్రతుకులు, సంపన్న కూలీనుల విలాస శృంగార జీవితం వేశ్యావాడలు, ధన గర్వంతో అసహజ శృంగార జీవితానికి అలవాటు పడడం లాంటి విషయాలను వివరించారు. ఈ మొత్తం వ్యవస్థలో బానిసల వలె బ్రతికే స్త్రీల అవస్థలను కళ్ళకు కట్టినట్టు చూపించారు.

ఈ నవలలలో హెన్రీ అనే సంపన్న యువకుడి చుట్టూ కథ అల్లబడింది. అతని తల్లి అందమైనది, విశృంఖల జీవితం గడుపుతుంది. ఒక భర్త తర్వాత మరొక భర్త ఇలా ఎందరినో వివాహం చేసుకుంటుంది. లార్డ్ డడ్లీతో ఆమెకు వివాహేతర సంబందం ఉంటుంది. డడ్లీ వలన కలిగిన హెన్రీకి ఒక తండ్రిని ఏర్పరిస్తారు. తండ్రిగా వ్యవహరించేందుకు ధనాశతో ఒక వ్యక్తి ఆమెను వివాహం చేసుకొంటాడు. హెన్రీ అదృష్టవశాత్తు ఒక క్రైస్తవ మత గురువు పెంపకంలో పెరిగి విద్యా బుద్ధులు నేరుస్తాడు. పాతికేళ్లు రాకముందే స్వతంత్ర జీవనం, జనకతండ్రి డడ్లీ

ద్వారా లభించిన సంపద, అపూర్వమైన దేహసౌందర్యతో పారిస్ కులీన సమాజంలో యవ్వనవతుల కలల కథానాయకుడవుతాడు.

డడ్లీ విశృంఖల శృంగార జీవితం ఫలితంగా అనేక దేశాలలో అతని సంతానం అనామకంగా పెరుగుతారు. లార్డ్ డడ్లీ మరొక సంతానం మార్గరెటా. ఆమె ఒక వృద్ధుడైన స్పానిష్ కోటేశ్వరుని వివాహం చేసుకొని పారిస్ లో జమీందారిణి వలె విలాసవంతమైన జీవితం గడుపుతూ ఉంటుంది. ఆమె ఒక ముల్లెటో (అనగా దక్షిణ అమెరికాలో నల్లజాతి స్త్రీకి శ్వేతజాతీయునికీ జన్మించిన వారు) అయిన పకితను బానిసగా తన వద్ద ఉంచుకోంది.

రెండేళ్లు హెన్రీకి అందని అందగత్తెలు ఆ నగరంలో ఉండరు. అటువంటి సమయంలో అందమైన పకిత అతని కంట పడుతుంది. ఆమె పొందుకోసం ప్రయత్నించి ఆమె ప్రేమను పొందుతాడు ఆ మెహేంది తో ఏకాంతంలో సుఖిస్తున్న సమయంలో ఆశ్చర్యకరంగా- తన యజమానురాలు మార్గరేటాపేరు పలుకుతుంది. తనను ప్రత్యమ్నాయంగా ఉపయోగించుకున్న దని అతను భావిస్తాడు. అతని అహం దెబ్బతింటుంది. పగితాను చంపాలని మరురోజు హెని ఆమె గదిలోకి ప్రవేశించేసమయానికే ఆమె నెత్తురు మడుగులో పడి ఉంది. మార్గరేటా రక్తసిక్తమైన కత్తి పట్టుకొని అతని పైకి దూకుతుంది. హెన్రీ ఆమె చేయి పట్టుకొని ఆపుతాడు. ఇద్దరు ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకొని మీ తండ్రి లార్డ్ డడ్లినా అని ఆశ్చర్యపోతూ ఒకేసారి అంటారు. పగిత అతనిలో మార్గరేటా పోలికలు చూసి ఆశ్చర్యంగా అన్న మాటని తెలిసిన ఇప్పుడేం చేయగలడు? అసూయతో మార్గరెటా పకితను అన్యాయంగా చంపుతుంది.

నవలలో నీలికళ్ళు హెన్రీ, మార్గరెటా లకు ఉంటాయి. పకిత బంగారు కళ్ళ యువతి. ఇంగ్లీషు నవల “బంగారు కళ్ళ అమ్మాయి” అనే పేరు తోనే ఉంటుంది. పారిస్ ప్రజల జీవితాలను, పారిస్ ప్రజల మనస్తత్వాలను, పారిస్ నగర అందాలను మనం ఈ నవలలో చూడవచ్చు.

**Sd. Nazneen,**

**II B.Sc (MPCS)**

نظم "کل جگ" - (نظیر اکبر آبادی)

کر جگ جو کچھ کرنا ہو، اب یہ دم تو کوئی آن ہے
نقصان میں نقصان ہے، احسان میں احسان ہے
تہمت میں یاں تہمت لگے، طوفان میں طوفان ہے
رحمان کو رحمان ہے، شیطان کو شیطان ہے
کلجگ نہیں کر جگ ہے یہ، یاں دن کو دے اور رات لے
کیا خوب سودا نقد ہے، اِس ہات دے اُس ہات لے

نظیر کہتے ہیں کہ یہ دنیا عارضی اور فنا ہونے والی ہے اسی لیے زیادہ ہمیں بھلائی کے کام کرنا چاہیے۔ اگر ہم کسی اور کے نقصان کے لئے گڑھا کھود دیتے ہیں تو کبھی نہ کبھی اسی گڑھے میں خود گرتے ہیں۔ نیک سلوک اور احسان کرنے میں ہم سے بھی وہی سلوک کیا جائے گا۔ دوسروں پر الزام تراشی کریں گے اور نقصان پہنچائیں گے تو ہماری عزت کو بھی خاک میں ملا یا جائے گا۔ نیک اور اچھے کام میں ہمیشہ رحمان کی مدد شامل ہوتی ہے اور برے کام سے شیطان خوش ہوتا ہے۔ برے کا بدلہ ہمیشہ برا ہوتا ہے۔

Sd. Nazneen
II B.Sc (MPCS)
22302040

# ముందుచూపు

ఓ. సుమాంజలి

II B. Com (CA)

బైరవకోన రాజ్యానికి ప్రజలు తామే స్వయంగా రాజును ఎన్నుకునేవారు. ప్రతి సంవత్సరం ఒకరిని ఎన్నుకుంటారు. వారు రాజుగా ఒక సంవత్సర పదవి కాలం ముగిసిన తరువాత ఒక ద్వీపానికి వెళ్ళవలసి ఉంటుంది. రాజుగా వారు ప్రతిజ్ఞ చేసే ముందే ఈ ఒప్పందానికి ఒప్పుకోవలసి ఉంటుంది. అలా ఒప్పుకున్న వారే రాజుగా ఉండడానికి అర్హులు.

రాజుగా ఉన్నప్పుడు ఎంత ఖరీదైన వసతులు అనుభవించినా, రాజుగా కాలం ముగిసిన వెంటనే ఒంటరిగా మరియు ఎలాంటి వసతులు లేకుండా ద్వీపానికి వెళ్ళడం, అక్కడే మిగిలిన జీవితాన్ని గడపడం అనేది ఆ రాజుకు పెద్ద శిక్ష. ఇది అక్కడి ప్రజలకు ఆనవాయితీగా వస్తున్న ఒక అరాచక ఆచారం. ఈ ఆచారాన్ని ఎదిరించేవారు ఎవరూ లేక అది ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ ఆచారం ఇలానే కొనసాగితే రాజుగా ఉండడానికి ఎవరూ ముందుకు రారు.

ప్రతి సంవత్సరం ఏదో వంకతో, నెపంతో దొరికిన వారిని రాజుగా నిలబెట్టి సంవత్సరం ముగిశాక ద్వీపంలో వదిలి రావడము జరిగేది. ఇది వారికి మామూలుగా మారింది. ఒక రాజుకు తన పదవీకాలం ముగిసింది. అతను ద్వీపానికి వెళ్ళి నివసించే సమయం వచ్చింది. ప్రజలు ఆ రాజును ఖరీదైన దుస్తులు, ఆభరణాలతో అలంకరించి ఏనుగుపై ఊరేగించి ప్రజలందరూ వీడ్కోలు చెప్పడానికి నగరం లోని వీధుల్లోకి తీసుకెళ్లారు. ఒక సంవత్సరం పాటు పరిపాలించిన రాజులందరిలో ఇది విచారకరమైన క్షణం. వీడ్కోలు చెప్పిన తరువాత, కొందరు మంత్రులు రాజును పడవలో మారుమూల ద్వీపానికి తసుకువెళ్ళి అక్కడే వదిలేశారు.

రాజుని వదిలి తిరిగి తమ దేశానికి వస్తున్నప్పుడు వారు అక్కడ మునిగిపోయిన ఒక ఓడను చూసారు. దాదాపు ఓడలో ఉన్న అందరు చనిపోయారు. నీటిపైన తేలుతున్న ఒక చెక్కముక్కను పట్టుకొని ప్రాణాలతో బయటపడిన ఒక యువకుడిని వారు చూశారు. వారికి

ఇప్పుడు కొత్త రాజు అవసరం కావడంతో వారు ఆ యువకుడిని కాపాడి తమ దేశానికి తసుకెళ్లారు.

వారు అతనిని ఒక సంవత్సరం తమకు రాజుగా ఉండమని అభ్యర్థించారు. మొదట అతను నిరాకరించినా తరువాత అతను తన ప్రాణాలు కాపాడిన వారి మాటను కాదనలేక పోయాడు. నియమ నిబంధనలను. గురించి మరియు ఒక సంవత్సరం తరువాత అతన్ని ద్వీపానికి పంపడం గురించి అన్నీ వివరంగా చెప్పి రాజుగా ప్రతిజ్ఞ చేయించారు.

రాజుగా మూడు రోజులు గడిచిన తరువాత, మిగతా రాజులందరిని పంపిన ద్వీపాన్ని చూపించగలరా ! అని ఆయన మంత్రులను అడిగారు వారు అంగీకరించి అతన్ని ద్వీపానికి తీసుకెళ్లారు అది దట్టమైన అడవులతో కప్పబడి ఉంది. క్రూరమైన జంతువులకు ఆవాసం. రాజు ద్వీపం లోపలికి వెళ్ళిన కొద్ది దూరంలోనే పూర్వపు రాజుల యొక్క ఆభరణాలను చుసాడు. వారిని ద్వీపంలో వదిలివేసిన వెంటనే వారిని క్రూర జంతువులు చంపేసాయని అతనికి అర్థమైంది.

అందుకే ఈ దేశానికి రాజు అవడానికి ఎవరు ముందుకు రాలేదు. అసలు ఈ దేశానికి చెందని నన్ను రాజుగా నియమించారని మనసులో అనుకున్నాడు.

రాజు తిరిగి దేశానికి వెళ్లి 100 మంది బలమైన వీరులను, క్రూర మైన జంతువులను వేటాడే వేటగాళ్లను ఉద్యోగంలో నిమమించాడు. అతను వారిని ద్వీపానికి తీసుకెళ్ళి అడవిని శుభ్రం చేయాలని క్రూర జంతువులన్నింటినీ చంపేయమని. అదనపు చెట్లున్నా నరికి వేయమని అదేశించాడు. పనులు ఎలా పురోగమిస్తున్నాయో చూడటానికి అతను ప్రతి నెలా ద్వీపాన్ని సందర్శించేవాడు.

మొదటి నెలలో క్రూర జంతువులన్నీ పట్టుకున్నారు. మరియు అనేక చెట్లను నరికివేశారు. రెండవ నెలలో అడవి మొత్తం శుభ్రం చేయబడింది. అప్పుడు రాజు వివిధ పండ్ల తోటలు పెంచాడు. సరోవరాలు తవ్వించాడు. అతను కోళ్లు, బాతులు, పక్షులు, మేకలు, ఆవులు వంటి ఉపయోగకరమైన జంతువులను తీసుకొని పెంచడం మొదలుపెట్టారు. పంటలను పండించడం మొదలుపెట్టాడు. ప్రజలకు ఆవాస యోగ్యమైన ప్రాంతంగా

తీర్చిదిద్దాడు. తరువాత కొంతమంది ప్రజలను అక్కడికి తరలించాడు. చాలామంది అక్కడ ఆవాసాలు ఏర్పరుచుకో సాగారు.  ఈ మూర్ఖులను మార్చాలి అంటే చదువే పరిష్కారమని భావించి పాఠశాలలు కట్టించాడు. వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాడు.

రాజుపట్ల ప్రజలు ఆకర్షితులయ్యారు. తమకు ఇలాంటి రాజే కావాలని పట్టుబట్టారు. మంత్రుల నిర్ణయాన్ని వ్యతిరేకించారు. మూర్ఖులు విద్యావంతులుగా మారారు. అభివృద్ధికి కేంద్ర బిందువయ్యారు. ముందుచూపుతో ఆ రాజు తనను తానే కాపాడుకోవడం కాకుండా, తన ప్రజలను విజ్ఞానవంతులుగా తయారుచేశాడు.



# Emotions and learning

**Annapurna Kunala**
**B.A(T.T.M) Sem. 6**

## Introduction:-

Emotion has a substantial influence on the cognitive process in humans including perception, attention, learning, memory, reasoning and problem solving. The effects of emotion on learning and memory are not always univalent. Studies have reported that emotions either enhance or impair learning and long term memory (LTM) retention, depending on the range of factors recent neuro-imaging findings have indicated that Amygdala and prefrontal cortex cooperate with the medial temporal Lobe in an integrated manner that affords emotional experiences to be ubiquitous.





What is emotion?

Emotions are conscious mental reactions such as anger or fear subjectively experienced as strong feelings usually directed toward a specific object and typically accompanied by physiology and behavior changes in the body.

**Emotions are two types:-**

- Positive emotions.
- Negative emotions.

According to the affective filter hypothesis, certain emotions, such as anxiety, self doubt, function as a filter between the speaker and the listener that reduces the amount of language input the listener is able to understand.




These "Negative emotions" prevent efficient processing of the language input. The hypothesis further states that the blockage can be reduced by the sparking interest providing low-anxiety environments, and bolstering the learner's self-esteem.

**What are positive emotions?**

An emotional reaction designed to express a positive effect , such as happiness when one attains a goal, relief when a danger has been avoided or contentment when one is satisfied with the present state of affairs.

## What are negative emotions?

Negative emotions can be described as "Any feeling which causes you to be miserable and sad". These emotions make you dislike yourself and others and reduce your confidence and self esteem.

## How do negative emotions impair learning?

Everyone has problems they need to face but due to family problems, health problems, personal issues etc, student's are unable to focus on education. Everyone has the capacity to face the issues. Sometimes due to overthinking our mind goes beyond. We might feel so down but don't forget we have the capacity to overcome every negative situation but it takes time. So have patience.

## How to overcome negative emotions such as depression, anxiety etc.?

When you feel down just recall the good memories. Be proud of yourself you came this far without any support. Try to divert your mind on good things, learn new habits and also focus on education. Give yourself 100% efforts to give your best.

## What is learning?

Learning is the process of acquiring new understanding and knowledge, behavior, skills, values, attitudes and preferences. It is a process that leads to change, which occurs as a result of experience and increases the potential for improved performance and future learning. Being in society we can learn something new every day.

## What is learning in classroom?

Classroom learning is a traditional mode of learning in which the learning environment is created within the physical walls of the classroom. The entire educational system right from the time a student gets into academics is based on the classroom learning method.

## Emotions play a role in how and why students learn?

Emotions are inherently linked and influence cognitive skills. Emotions are integral to the learning process and have a profound impact on the way students engage with and retain information. Educators who recognize the significance of emotions in learning can create dynamic and effective teaching strategies that promote positive emotional experiences.



# తెలుగు గజల్

తంగిరాల శిరీష
II B.Com CA

గజల్ (Ghazal) ఉర్దు కవితాసాహిత్యంలో అత్యంత ప్రముఖ సాహితీ ప్రక్రియ, కవితా రూపం. గజల్ అనగా 'స్త్రీ సంభాషణ, స్త్రీలసంభాషణ', స్త్రీ సౌందర్యాన్ని వర్ణించడానకి గజల్ వాడే వారు. గజల్ అనే పదం 'గజాల్' నుండి ఆవిర్భవించింది. (మూలం టర్కీ భాష). అర్ధం 'జింక', 'జింక కనులు గల మృగనయని'. పర్షియన్లు ఖసీదా ద్వారా దీన్ని వాడుకలోకి తెచ్చారు. 10వ శతాబ్దంలో ఇరాన్ లో గజల్ ఆవిర్భావం జరిగింది. మొగలులు ఇరానియనులు ఆచార వ్యవహరాలతో పోటు గజల్ ను ఇరాన్ నుండి భారతదేశానికి దిగుమతి చేశారు.

అమీర్ ఖుస్రో ఉత్తర భారతదేశంలో గజల్ ను ప్రారంభించాడని చెబుతారు. కాని, నిజానికి గజల్ దక్కనులోనే మొదలయింది. గజల్లు పర్షియన్ భాషలో జలాలుద్దీన్ మొహమ్మద్ రూమి (13వ శతాబ్దం) హాఫిజ్ (14వ శతాబ్దం), తుర్కి కూ పూజాలి, బారత కవులు మిర్జా గాలిబ్ (1797-1869), మహమ్మద్ ఇక్బాల్ (1877-1938) ఇరువురూ పారశీ, ఉర్దూ భాషలలో గజల్ రచించారు

ఇది ఒక కవితా ప్రక్రియ ఇది తెలుగు సాహిత్యంలోకి 1963 లో అడుగుపెట్టింది అయిదున్నర దశాబ్దాల కిందట తెలుగులోకి వచ్చిన ఈ కవితా ప్రక్రియలో ప్రస్తుతం వందల మంది రచనలు చేస్తున్నారు.

"వలపునై అధర వీధుల పలుకవలెనని ఉన్నది...." 1965లో వచ్చిన తెలుగు గజల్లోని మక్తా ఇది. ఇది 14 ఏప్రిల్ 1965 లో ఆంధ్రప్రభ సచిత్రవార ప్రతికలో "ఉగాది గజల్" అన్న శిర్షికలో అచ్చయింది. దాశరథి కృష్ణమాచార్యులు తొలి తెలుగు గజల్ కవి. గజల్ శబ్దాన్ని 'ఇంతులతో మంతనాలు' అని నిర్వచించారు.

గజల్ అంటే ప్రి'యురాలితో ఏకాంతమున జరిపే సరస సల్లాపమని నైఘంటికార్థం' అని వివరించారు శ్రీ సదాశివ

## గజల్ రచన సరళి

**గజల్ లో కనీసం ఐదు షేర్లు లేదా అషార్ లు వుంటాయి 7, 9.11 అషార్ లు కూడా ఉండవచ్చు. ప్రతి షేర్ లో 2 మిస్రాలు వుంటాయి. ప్రతి మిస్రా చందస్సు కలిగి వుంటుంది. గజల్ లో మొదటి షేర్ ను మత్ లా, ఆఖరి షేర్ ను మఖ్తా అంటారు మఖ్తాలో కవి తన తఖుల్లుస్ (కలం పేరు) ను ఉపయోగిస్తారు.**

## గజల్ గాయకులు :-

**బేగం అక్తర్, మోహ్దీ హసన్, గులాం అలి, జగ్జీత్ సింగ్, పంకజ్ ఉధాస్, అహ్మద్ హుసేన్, ఎహ్సాన్ హుస్సేన్, హరిహరన్, ఆషా భోంస్లే, ఫరిదా ఖానం, మహమ్మద్ రఫీ, మున్ని బేగం, షీనాజ్ మసాని, రీష్మా, తలత్ మోహమూద్.**

## తెలుగు గజల్ గాయకులు

**గజల్ శ్రీనివాస్, గజల్ వాసుదేవ్, స్వరూపరాణి, డా. అద్దేపల్లి రామమోహనరావు**

## ప్రముఖ గజల్ కవులు :

**వలీ దక్కని, ఫిరోజ్ ఔరంగాబాది, మీర్ తఖ మీర్, గాలిల్ మీర్, దర్ద్, మోమిన్ ఖార్ మోమిన్, ఇటాహం జాఖ్, బహాదుర్ షాజపర్, దాగ్ రిహల్వి. ఇక్బాల్, హస్రత్ మోహాని, జిగర్ మురాదాబాది, పిరాఖ్, ఫైజ్ ఆహద్ ఫైజ్, నాసిర్ కాజ్మి అహ్మద్ ఫరాజ్, నిసార్ అహ్మద్ సయ్యద్; ఖమర్ జలాలా చాది, నిదా పాకిలి, మునవ్వర్ రానా, ఖ్వాజా సౌఖ్ హైదరాబాది, జాలిచ్ కడపని, సౌఖ కడపతి, పర్వీన్ షాకిర్, కైఫి అజ్మి డా. దాశరథి - డా. సి. నారాయణ రెడ్డి, అద్దేపల్లి రామామోహ నతావు రసరాజు, రాచిస్థాన్, చిక్కి కృష్ణ, విజయలక్ష్మి పండిట్, కారుపాట మాధవరావు, ఇరుమాటి వేంకటవర శర్మ, ఉపుల పోటి కుసుమ కుమారి.**

## తెలుగు గజల్ ముమ్మూర్తులు

**దాశరథి (తొలి తెలుగు గజల్ కవి)**

**సి. నారాయణ రెడ్డి (తెలుగు గజలను ప్రచారంలోకి తెచ్చినవారు)**

**శ్రీనివాస్ (తొలి గజల్ గాయకులు, వాగ్గేయకారులు)**

# టెలివిజన్

జె. రమ్య

II B.Com (CA)

“టెలివిజన్” (దూరదర్శన్) అనేది సుదూర ప్రాంతాలకు ఒక మాధ్యమం ద్వారా చలన చిత్రాలను ధ్వనిని ఒకేసారి గ్రహించగలిగే సాధనం. దీని ద్వారా దృశ్య, ధ్వని సమాచారాన్ని ఒకేసారి గ్రహించవచ్చు. అది నలుపు - తెలుపు రంగుల్లో చిత్రాలను చూపించే సాధనం. టెలివిజన్ అనే పదమునకు మూలం లాటిన్ , గ్రీకు పదాలు. 'దూరదృష్టి' అనే అర్థం వచ్చే గ్రీకు పదం. Tele ((గీకు) అనగా దూరం, లాటిన్ పదం Vision అనగా దృష్టి అని అర్థము.

## స్కానింగ్ విధానము

ఈ దిశలో మొదటి ప్రయోగం 1883 లో జరిగింది. బెర్లిన్ విశ్వవిద్యాలయం లోని ‘పోల్ నిప్ కో’ అనే విద్యార్థి కాస్త మొరటుగా ఉండే "స్కానింగ్ సాధనాన్ని నిర్మించాడు. ముఖ్యంగా రెండు ఆవిష్కరణలు అతని ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి. మొదటిది 'టెలిఫోన్ సెలేనియం’ అనే లోహంపై సూర్యకాంతి పడినప్పుడు దానిగుండా విద్యుత్ శక్తి మరింత సులువుగా ప్రవహిస్తుందనే విషయాన్ని కనుక్కోవడం. రెండోది దీని ఆధారంగానే ‘ఫోటో ఎలక్ట్రిక్ సెల్’ నిర్మించబడిందని ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. సెలేనియంపై పడే కాంతి తీవ్రతలో తేడాలను బట్టి విద్యుత్ ప్రవాహం మారుతుంది గనుక ఒక దశ్యాన్ని ఈ సిద్ధాంతాల ఆధారంగా ప్రసారం చేయాలని ‘నిప్ కో’ ప్రయత్నించాడు.

## నిప్కో డిస్క్ - విద్యుత్ దూరదర్శిని

ఇందుకుగాను దృశ్యాన్ని చిన్న చిన్న భాగాలుగా చేసి, వాటిని ఓ క్రమ పద్ధతిలో చాలా వేగంగా స్కాన్ చేయాలి. వాటి కాంతి తీవ్రత తేడాలను బట్టి ప్రవహించె విద్యుత్ పరిమాణం లో మార్పులు ఏర్పడతాయి. రిసీవర్ లో ఈ విద్యుత్తుని మళ్ళీ కాంతిగా మారిస్తే, తెరపై తొలి దృశ్యాన్ని నిర్మించవచ్చు. ఈ సిద్ధాంతం ఆధారంగా ‘నిప్ కో’ నిర్మించిన ఈ పరికరానికి విద్యుత్ దూరదర్శిని (Electric Telescope) అని పేరు పెట్టారు. అయితే తన ఆలోచనలను

కార్యరూపంలోకి తేవటానికి అతడెన్నో సాంకేతిక సమస్యల్ని ఎదుర్కోవలసి వచ్చింది. తన ప్రయత్నాల్ని అర్థాంతరంగా నిలిపివేసి రైల్వే ఇంజనీరుగా ఉద్యోగం చేయసాగాడు.

టెలివిజన్ ప్రసారాన్ని క్రమంగా ప్రసారం చేయడం లండన్ లో 1936 నవంబర్ 2 వ తేదీ న ప్రారంభమైంది. ఒక వారం ప్రసారంలో 'బెయిర్డ్' పద్ధతిలో జరిగితే, మరుసటి వారం 'జ్యోరికిస్' పద్ధతిలో జరుగుంతుండేవి. రెండు పద్ధతులను మార్చి మార్చి వాడక జ్యరికిస్ పద్ధతి నే తుదకు' ఎన్నుకున్నారు. కానీ శత్రు విమానాలు లండన్ లో చేరడానికి టెలివిజన్ తరంగాలు ఉపకరించవచ్చు అన్న కారణంగా రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే, టెలి విజన్ ప్రసారాలను బ్రిటన్ నిలిపి, 1946 లో జూన్ లో మళ్ళీ ప్రారంభించింది. తన పద్ధతిని ఆపి వేయడంతో నిరాశ చెందిన బెయిర్డ్ 58 వ యేట రంగు టెలివిజన్ లపై పరిశోధనలు చేస్తూ కన్నుమూసాడు.

ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో టెలివిజన్ కి అంకురార్పణ జరిగింది. యుద్ధం ముగిసిన తర్వాత 'టెలివిజన్ రిసివర్ల' ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960 నాటికి దేశంలో మూడింట రెండు వంతుల జనాభా టెలివిజన్ కార్యక్రమాల్ని తిలకించడానికి వీలైంది అన్న విషయాల కంటె కళ్ళకు కట్టినట్టు చూసిన కార్రక్రమాలు ప్రభావం ఎక్కువగా ఉండటం మూలన రేడియో తెరమరుక్కి వెళ్ళడం. టెలివిజన్ విశ్వరూపం ధరించి ప్రపంచమంతట వ్యాపించటం మొదలైంది.

ఆధునిక ప్రజాస్వామ్యంలో అది ప్రభావం చేయగలదు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దె నాయకులను మన లోగిళ్ళకి లాక్కు వస్తుంది. ఎన్నికల్లో నిలబడ్డ రాజకీయ వాదులను నిశితంగా పరి శీలించటానికి ప్రపంచ సంఘటనలను, దశ్య కళల్ని ఆఖరుకి సినిమాలనీ చిన్న తెరపై చూడవచ్చు. వ్యాపార ప్రకటనలు చికాకు కలిగించినా, సీరియల్ కథలతో ఏవగింపు కలిగించే హాస్యాలతోను కాలం వృదా చేయవచ్చు. చిన్న తెరపై చూపించే వ్యాపార ప్రకటనల ప్రవాహంలో కొట్టుక పోయి పనికిరాని వస్తువులపై డబ్బు తగలెయ్య వచ్చు.

మంచికి చెడుకి ప్రజల్ని సామూహికంగా అది ప్రభావం చేయగలదు. సాంకేతిక ప్రగతి ఎక్కువయ్యే కొద్ది మానవత్వపు విలువలు దెబ్బతినడానికి ఆస్కార ముందని టెలివిజన్ లా మరే ఆవిష్కరణ నిరూపించలేదు.

# అమావాస్య చంద్రిక

శ్రావణి
రూపాదేవి బాయి
I B.Com (G), II Sem.

నేను ఈమధ్య చదివిన అనువాద పుస్తకం 'అమావాస్య చంద్రిక'. అది ప్రముఖ రచయిత, సంఘ సేవకురాలు అయిన డాక్టర్ గురజాడ సుభాష్ శ్రీదేవి రాసిన పుస్తకం అమావాస్య చంద్రిక. ఇది ఆమె రాసిన మూడవ బయోగ్రఫీ పుస్తకం. ప్రముఖ సంఘసేవకురాలు, 'కిన్నెర వెల్ఫేర్ సొసైటీ' వ్యవస్థాపకురాలు, అనాథలకు, వృద్ధులకు సేవ చేస్తున్న అమ్మ, కిన్నెర నాగచంద్రిక జీవితాన్ని పుస్తకంగా వెలువరించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ శ్రీ చిన్న జీయ్యర్ స్వామి వారి చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరించారు.

ఈ పుస్తకం కిన్నెర నాగచంద్రిక గారి జీవిత కథ. ఈ పుస్తకంలో నాగచంద్రిక గారు తన జీవితంలో అనుభవించిన సుఖదుఃఖాలు కష్టాలు, కన్నీళ్లు అన్ని చాలా హృద్యంగా వివరించారు రచయిత్రి శ్రీదేవి. ఈ పుస్తకంలో నాగచంద్రిక జీవితంతో పాటు వ్యక్తిగత వికాసానికి ఉపయోగపడే అంశాలను వివరించారు. కష్టాలు కన్నీళ్లు సమస్యలు ఇబ్బందులు వ్యక్తిని దృఢంగా శక్తివంతులుగా మార్చి ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిచేలా చేస్తాయి అనడానికి నిదర్శనంగా నిలిచారు కిన్నెర నాగ చంద్రిక గారు.

చిన్నప్పటి నుంచి గారాబంగా మేనమామ ఇంట పెరిగిన నాగచంద్రిక జీవితంలో వివాహం ఒక పెద్ద మలుపు, ఆమెకు ఎదురైన కష్టాలు ఆమెని జీవితంలో రాయిని చేసి సమాజసేవకు అంకితం చేసేలా చేశాయి. నాగచంద్రిక జీవితంలో ఎలా విజయం సాధించిందో వివరిస్తూ రచయిత అందరికి ఉపయోగపడేలా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా వివరించారు ఒంటరి పోరాటం జరిపి తన కాళ్ల మీద తాను నిలబడేలా నలుగురికి మార్గదర్శకంగా నిలిచి

ఓర్పుతో సహనంతో అనుకున్నది సాధించవలసిన దానిని సాధించవచ్చని నిరూపించింది ఈ పుస్తకం. నాగచంద్రిక ఇంట్లోని వృద్ధులని గౌరవించాలని అది పిల్లల బాధ్యత అని చెబుతుంది

ద్వేషం మనిషిని పతనానికి, అనారోగ్యానికి గురిచేసి మంచాన పడేస్తుందని పెద్దల మాట. అందుకే నాగ చంద్రిక గారు కష్టాలను, కన్నీళ్లను చూసి ఏడుస్తూ కూర్చోలేదు. తనలా కష్టాలనుభవిస్తున్న వారికి అండగా నిలిచారు.

ఆచార విరుద్ధమని అందరూ ముక్కున వేలేసుకున్నా నాగచంద్రిక తల్లికి తనే కర్మకాండలు జరపడం ఆమె దృఢ సంకల్పానికి నిదర్శనం. ఈ పుస్తకం రచయిత వృద్ధాశ్రమాలలోని వ్యక్తుల మానసిక పరివర్తన ఎలా ఉంటుందో, ఎలాంటి వ్యక్తులు వృద్ధాశ్రమాలలో ఉంటారో చక్కగా వివరించారు. ఆశ్రమానికి వచ్చే అనాధ వృద్ధులు పడే కష్టాలు విని చలించిపోయిన నాగచంద్రిక వారికి కూతురిగా మారి సేవలు అందిస్తున్నారు. దగాపడ్డ స్త్రీలకు నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు. ఆ ప్రేమ మూర్తి ఎందరో అనాథలకు అమ్మగా మారి లాలిస్తున్నారు. సేవనే తన దిన చర్యగా మలుచుకున్న ఆ ఆదర్శ మూర్తి మార్గం ఎందరికో స్ఫూర్తిదాయకం.



Sk. Sana Sufiya

II B.Sc (MPCS)

غزل - (مرزا اسد اللہ خان غالبؔ)

جان دی، دی ہوئی اسی کی تھی
حق تو یہ ہے کہ حق ادا نہ ہوا

تشریح:

شاعر کہتا ہے کہ میں نے اپنی جان راہ حق میں دے دی لیکن اس میں میری کوئی خوبی نہیں ہے۔ کیونکہ جان میری نہ تھی بلکہ خدا کی طرف سے عطا کی گئی تھی جو اس کو لوٹا دی، دی ہوئی چیز کو لوٹا دینے میں کوئی کمال نہیں ہے۔ امانت کو واپس کرنے میں کوئی خوبی نہیں ہے۔ حق تو یہ تھا کہ خدا کی ف سے جو ہم پر عائد تھا اور جو کچھ واجب تھا اسے ہم نے پورا کرتے، ہم اپنی کوئی چیز اس کی راہ میں قربان کرتے تو ایک بات تھی لیکن افسوس کہ ایسا نہ ہوا۔ اس لیے حق ادا کرنے کا دعوی ہم نہیں کر سکتے۔

Sk. Sana Sufiya
II B.Sc (MPCS)
22302037

# చంద్రయాన్-3

యం. అఖిల
II B.Com CA

## చంద్రయాన్ కార్యక్రమం:

భారతదేశం చేపట్టిన చంద్రుడిపై పరిశోధన కార్యక్రమాన్ని చంద్రయాన్ కార్యక్రమం అంటారు. ఇది భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన బాహ్య అంతరిక్షాన్ని శోధించే కార్యకలాపం. ఈ కార్యక్రమం ఆర్బిటరు, ఇంపాక్టరు, ల్యాండరు, రోవరులను కలిగి ఉంటుంది.

## చంద్రయాన్ -3

భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్ర యాత్ర. భారత చంద్రయాన్ కార్యక్రమంలో ఇది మూడవది. చంద్రయాన్-2 లో లాగానే ఇందులో కూడా ఒక రోవరు, ఒక ల్యాండరూ ఉన్నాయి. కానీ ఇందులో ఆర్బిటరు లేదు. దాని ప్రొపల్షను మాడ్యూలే రిలే ఉపగ్రహం లాగా పనిచేస్తుంది. ఈ ప్రొపల్షను మాడ్యూలు చంద్రుని చుట్టూ 100 కి.మీ కక్ష్య వరకూ ల్యాండరును, రోవరునూ తీసుకుపోతుంది.

ప్రొపల్షను మాడ్యూలులో రోవరు లాండర్లతో పాటు స్పెక్ట్రోపోలారమెట్రీ ఆఫ్ హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్ (hape) అనే పేలుడును కూడా పంపించారు. ఇది చంద్రుని కక్ష్య నుండి భూమిని పరిశీలిస్తుంది.

చంద్రయాన్-2 ప్రయోగంలో చంద్రుని కక్ష్య లోకి విజయవంతంగా ప్రవేశించాక, ప్రయోగాంతంలో సాఫ్ట్ వేరు లోపం కారణంగా ల్యాండరు. మృదువుగా దిగక వైఫల్యం చెందింది. ఆ తరువాత ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు.

చంద్రయాన్ - 3 ప్రయోగం 2023 జులై 14న మధ్యాహ్నం 2:36 గంటలకు జరిగింది. శ్రీహరికోట, సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం లోని రెండవ ప్రయోగ వేదిక నుండి దీన్ని ఎల్.వి.ఎమ్.ఎమ్. వాహక నౌక ద్వారా ప్రయోగించారు. చంద్రయాన్-3 ల్యాండరు విక్రమ్ 2023 ఆగష్టు 23

సాయంత్రం 06 గం. 04 ని. లకు చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో సురక్షితంగా సాఫ్ట్ ల్యాండ్ చేసింది.

చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో 2023 ఆగష్టు 26న దేశ ప్రధాని నరేంద్రమోడి బెంగళూరుకు చేరుకుని ఇస్రో కేంద్రంలోని శాస్త్ర వేత్తలను అభినందించారు. చంద్రయాన్- 3 దిగిన ప్రదేశానికి **శివశక్తి** అని నామకరణం చేయడంతో పాటు ఇకపై ప్రతి సంవత్సరం ఆగష్టు 23 న జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించారు.

**ఉద్దేశాలు:--**

చంద్రయాన్-3 మిషన్ కోసం ఇస్రో మూడు ప్రధాన లక్ష్యాలను నిర్దేశించుకుంది.

అవి- చంద్రుని ఉపరితలంపై సురక్షితంగా, మృదువుగా ల్యాండింగు చేయడం.

2. చంద్రునిపై రోవర్ సంచరించే సామర్ధ్యాలను గమనించడం, ప్రదర్శించడం.

3. చంద్రుని కూర్పును బాగా అర్థం చేసుకోవడానికి, చంద్రుని ఉపరితలంపై లభ్యమయ్యే రసాయనాలు, సహజ మూలకాలు, నేల, నీరు మొదలైన వాటిపై అక్కడే శాస్త్రీయ ప్రయోగాలు, పరిశీలనలు చేయడం. రెండు గ్రహాల మధ్య యాత్రలు చేసేందుకు అవసరమైన కొత్త టెక్నాలజీల అభివృద్ధి, ప్రదర్శన -

**రూపకల్పన:-**

చంద్రయాన్ -3 లో 3 ముఖ్యమైన భాగాలున్నాయి.

1. **ప్రొపల్షన్ మాడ్యూలు:**

ప్రొపల్షన్ మాడ్యూలు, ల్యాండరు, రోవరులను 100 కి.మీ చంద్రని కక్ష్య వరకు తీసుకువెళుతుంది. ఇది ఒక వైపున పెద్ద సోలార్ ప్యానెల్ తో కూడిన పెట్టె లాంటి నిర్మాణం. పైన ఉన్న పెద్ద స్థూపం (ఇంటర్ మోడ్యులర్ అడాప్టర్ కోసం) ఆరిడర్ కు మౌంటు స్ట్రక్షన్సర్గా పని చేస్తుంది చంద్ర కక్ష్య నుండి భూమి స్పెక్ట్రల్, పోలారి మెట్రిక్ కొలతలను అధ్యయనం చేసే స్పెక్ట్రో పోలారిమెట్రీ ఆఫ్ హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్ అనే పేలోడ్ కూడా మాడ్యూలులో ఉంటుంది.

2. **ల్యాండరు విశేషాలు:**

చంద్రునిపై మృదువుగా దిగేది ల్యాండరే. ఇది కూడా పెట్టె ఆకారంలో. ఉంటుంది. నాలుగు ల్యాండింగ్ కాళ్లు, ఒక్కొక్కటి 800 న్యూటన్ల థ్రస్టునిచ్చే నాలుగు ల్లాండింగ్ థ్రస్టర్లు ఉంటాయి. ఇది, రోవరుతో పాటు అక్కడి కక్కడే విశ్లేషణ చేసే వివిధ శాస్త్రీయ పరికరాలను తీసుకువెళ్ళింది.

చంద్రయాన్-2 లో లాగా కాకుండా, చంద్రయాన్-3 ల్యాండరులో నాలుగు ఇంజన్లు మాత్రమే ఉన్నాయి. చంద్రయాన్-2 లోని విక్రమ్ లో ఐదు 800 న్యూటన్ ల ఇంజను, ఐదవది కేంద్రంగా స్థిర థ్రస్ట్ తో అమర్చబడి ఉంది. అదనంగా, చంద్రయాన్-3 లాండర్లో లేజర్ డాప్లర్ వెలోసి-మీటర్ (LDV) ఉంది. చంద్రయాన్ -2 తో పోలిస్తే, చంద్రయాన్ - 3 కాళ్లు మరింత బలిష్టంగా చేసారు.

**ల్యాండర్లో మూడు ప్లేలోడ్ లను పంపించారు:**

**చంద్రాస్ సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్పరి మెంటల్ (CHASTLE) :** ఇది చంద్రుని ఉపరితలము మీద ఉష్ణ వాహకతను, ఉష్ణోగ్రతనూ కొలుస్తుంది.

**లూనార్ సీస్మిక్ యాక్టివిటీ కోసం పరికరం (LSA) :** ఇది ల్యాండింగ్ స్థలం చుట్టు భూకంపనలను కొలుస్తుంది.

**లాంగ్మయిర్ ప్రోబ్ (LB):** ఇది ప్లాస్మా సాంద్రతను, దాని వైవిధ్యాలనూ అంచనా వేస్తుంది.

రోవరు, చంద్రుని ఉపరితలంపై ప్రయాణించి, నమూనాలను సేకరించి, చంద్రుని భౌగోళిక, రసాయన తూర్పును విశ్లేషించే ఒక మొబైల్ ప్రయోగశాల.

**రోవరు విశేషాలు:**

ఆరు చక్రాల డిజైన్.

26 కిలోగ్రాముల బరువు (657 పౌండ్లు)

600 మీటర్ల పరిధి (1,640 అడుగులు) - కెమెరాలు, స్పెక్ట్రోమీటర్లు, డ్రిల్ తో సహా శాస్త్రీయ పరికరాలు.

ఒక చాంద్రయాన రోజు (14 భూమి రోజులు ఆశించిన జీవితకాలం)

భారతదేశంలోని ల్యాండర్, గ్రౌండ్ కంట్రోల్ బృందంతో కమ్యూనికేషన్.

చంద్రయాన్-3 - భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి చంద్రయాన్ -3 రోవర్ ఒక పెద్ద ముందడుగు. దేశంలో పెరుగుతున్న సాంకేతిక సామార్థ్యాలను నిదర్శనం. చంద్రునిపై మానవ అవగాహన పెంపొందడానికి ఇది తోడ్పడుతుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడాన్ని ధృవీకరిస్తూ ఇస్రో మాజీ ఛైర్మన్ కె.శివన్ దీనికి సుమారు 615 కోట్లు అవుతుందని చెప్పాడు.

**చంద్రయాన్-3 ప్రయోగం:-**

చంద్రయాన్-3 ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అతరిక్ష కేంద నుండి షెడ్యుల్ ప్రకారం 2023 జులై 14న మధ్యాహ్నం 2:36 గంటలకు ఎల్ ఎ యమ్-3- ఎమ్4 రాకెట్లో అంతరిక్షంలోకి పంపించారు. చంద్రుడిపైకి వెళ్ళే పథంలో అంతరిక్ష నౌకను అనుకున్న కక్ష్యలో చేర్చారు.

భూమి, చంద్రుల సామీప్యతను గణించి ఇస్రో, చంద్రయాన్- 3 ప్రయోగానికి జులై నెలను ఎంచుకుంది. భూమి, చంద్రుని మధ్య దూరం దాదాపు 3,84,400 కి.మీ.

చంద్రయాన్-3 ఆగష్టు 23 లేదా ఆగష్టు 24న చంద్రుని దక్షిణ ధృవ ప్రాంతంలో సాఫ్ట్ ల్యాండింగ్ సాధిస్తుందని అంచనా వేసారు.

చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై 2023 ఆగష్టు 23 సాయంత్రం 6:04 గంటలకు తాకిన చంద్రయాన్ ల్యాండర్ చంద్రుని ధూళి స్థిరపడటానికి కొన్ని గంటలు వేచి ఉంటుంది. ఆ తరువాత, దీని ఒక వైపున ఉన్న ప్యానెలులు తిరుచు కుంటాయి, ప్రగ్యాన్, మూన్ రోవర్, ఉపరితలంపైకి జారిపోయేలా ఒక ర్యాంప్ అమర్చబడుతుంది. ఇది చంద్రుని పై రాళ్ళు, క్రేటర్స్ చుట్టూ తిరుగుతూ కీలకమైన డేటా, చిత్రాలను సేకరించి విశ్లేషణ కోసం భూమికి తిరిగి పంపబడుతుంది. ల్యాండర్, రోవర్ ఐదు శాస్త్రీయ పరికరాలను కలిగి ఉన్నాయి. ఇది "చంద్రుని ఉపరితలం యొక్క భౌతిక లక్షణాలు, ఉపరితలం దగ్గరగా ఉండే వాతవరణం, ఉపరితలం క్రింద ఏమి జరుగుతుందో అధ్యయనం చేయడానికి టెక్టోనిక్ కార్యకలాపాలను" కనుగొనడంలో బాగా సహాయపడతాయి. ల్యాండింగ్ తేదీ కూడా చంద్రుని రోజు ప్రారంభంతో సమానంగా ఎంచుకోబడింది - ఇది 28 భూమి రోజులకు సమానం. ఎందుకంటే ల్యాండర్, రోవర్ యొక్క బ్యాటరీలు ఛార్జ్ చేయదానికి, పని చేయడానికి సూర్యరశ్మి అవసరం.

**ఫలితాలు:-**

అసోసియేటెడ్ ప్రెస్, మిషన్ యొక్క విజయం గురించి వ్యాఖ్యా నిస్తూ, "విజయవంత- మైన మిషన్ భారతదేశం సాంకేతికత మరియు అంతరిక్ష శక్తిగా ఎదుగుతున్న స్థితిని ప్రదర్శిస్తుంది

మరియు ఒక ఆరోహణ దేశం యొక్క చిత్రాన్ని ప్రదర్శించాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరికతో తన స్థానాన్ని నొక్కి చెబుతుంది.

**ముగింపు :**

చంద్రుడిపైకి వెళ్లే పథంలో అంతరిక్ష నౌకను అనుకున్న కక్ష్యలో చేర్చారు. భూమిని, చంద్రుని మధ్య దూరం దాదాపు 3,84,400 కిలోమీటర్లు, చంద్రయాన్-3 ఆగస్టు 23 లేదా ఆగష్టు 24న చంద్రుని దక్షిణ ధృవ ప్రాంతంలో సాఫ్ట్ ల్యాండింగ్ సాధిస్తుందని అంచనా వేసారు. భూమి చంద్రుల సామీప్యతను గణించి ఇస్రో, చంద్రయాన్ 3 ప్రయోగానికి జులై నెలను ఎంచుకుంది.

**చంద్రయాన్ 3 మిషన్ కోసం ఇస్రో మూడు ప్రధాన లక్ష్యములు:**

1. చంద్రుని ఉపరితలం పై సురక్షితంగా, మృదువుగా ల్యాండింగు చేయడం.

2. చంద్రునిపై రోవర్ సంచరించే సామర్థ్యాలను గమనించడం, ప్రదర్శించడం,

3. రెండు గ్రహాల మధ్య యాత్రలు చేసేందుకు అవసరమైన కొత్త టెక్నాలజీల అభివృద్ధి, ప్రదర్శన.



# సైనికుడితో ఇంటర్వ్యూ

బి. హేమ

II B. Com-CA

పేరు : హరికృష్ణ

ఊరు : వెంగళాయ పాలెం

వృత్తి : రిటైర్డ్ ఆర్మీ సైనికుడు

ప్ర. మీరు ఆర్మి వృత్తిని ఎంచుకోవడానికి గల కారణం

జ. To serve the Nation. దేశానికి సేవ చేయటం కోసం .

ప్ర. ఆర్మి వృత్తిని స్వయంగా ఎంచుకొన్నారా? లేక ఎవరినుంచి అయినా స్ఫూర్తి పొందారా ?

జ. కార్గిల్ యుద్ధం చూసినప్పుడు నేను సొంతంగా నిర్ణయించుకున్నాను. జీవితానికి ఒక పరమార్థం ఉండాలని దేశానికి సేవ చేయాలనుకున్నాను.

ప్ర. మీకు ఉద్యోగంలో ఆనందాన్ని ఇచ్చిన అంశాలు

జ. దేశం కోసం ప్రాణాలకు తెగించడం గొప్ప అనుభూతి. మరియు మిలిటెంట్ల కోసం పెట్రోలింగ్ మరియు అంభూష్.

ప్ర. మీరు ఏమైనా యుద్ధాలలో పాల్గొన్నారా ?

జ. బార్డరులో ఉగ్రవాదులతో యుద్ధానికి వెళ్ళాము.

ప్ర. మీరు ఏఏ ప్రదేశాలలో పనిచేశారు.

జ. కాశ్మీర్, అస్సాం,.......

ప్ర. మీకు అనందం కలిగించిన ప్రదేశం ఏమిట

జ. కాశ్మీర్

ప్ర. కాశ్మీర్ మాత్రమే ఎందుకు నచ్చింది ?

జ. ఆ హిమాలయ పర్వతాల సోయగాలను ఎంతసేపు చూసినా తనివి తీరదు.

ప్ర. అంబూష్ అంటే ఏమిటి

జ. అతస్మికంగా లేదా, దాగి వుండి శత్రువుల మీద దాడి చేయడాన్ని అంబూష్ అంటారు.

ప్ర. మికు ఏ యుద్ధాలు బాగా గుర్తుంటాయి.

జ. చైనా బోర్డరు మరియు పాకిస్తాస్ బోర్టరులో చేసిన యుద్ధాలు బాగా గుర్తుంటాయి.

ప్ర. మీరు ఎన్ని సంవత్సరాలు ఆర్మీ లో పని చేశారు.

జ. 17 సంవత్సరాల 24 రోజులు

ప్ర. మీరు ఆర్మీ నుండి బయటకు రావడానికి గల కారణం

జ. రిటైర్డ్ అయ్యాక బయటకు వచ్చాను. నేను పని చేసిన ఈ కాలాన్ని కలర్ సర్వీస్ అంటారు.

ప్ర. ఒకవేళ మీకు మళ్లీ అవకాశం వచ్చి ఆర్మిలోకి వెళ్లాలి అంటే వెళ్తారా ?

జ. ఖచ్చితంగా వెళ్తాను, నాకు ఇంకా దేశానికి సేవ చేయాలని ఉంది.

ప్ర. మీకు అక్కడ ఎవరైనా మిత్రులు ఉన్నారా?

నాగేశ్వరరావు, ఆంజనేయరెడ్డి, నిజో జాకబ్ .

ప్ర. వారితోనే స్నేహం చేయడానికి కారణం ?

జ. మేము చాలా కాలం కలిసి పనిచేసాము. దాంతో వాళ్ళతో నాకు, నాతో వాళ్ళకు విడదీయరాని బంధం ఏర్పడింది.

ప్ర. మీ యొక్క అధికారులు మిమ్మల్ని ఎలా చూసుకున్నారు. మిమ్మల్ని ఎలా ఎంచుకున్నారు ?

జ. తప్పు చేసినప్పుడు తప్ప మిగిలిన సమయాల్లో బాగానే చూసుకున్నారు. వివిధ రకాల పరీక్షలు పెట్టి, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే ఆర్మీలోకి తీసుకుంటారు.

ప్ర. ఒక సైనికుడిగా మీయొక్క అనుభవాన్ని తెలపండి.

జ. అది మాటల్లో తెలుప లేని అనుభూతి. దేశానికి సేవ చెయ్యడం అనేది ఎవ్వరికి రాని, నాకు దక్కిన అదృష్టం. ఆర్మీ లో చేరాక నా ధైర్యం రెట్టింపు అయింది. 140 కోట్ల మంది ప్రజలకు నేను రక్షకుడిగా ఉండటం నాకు లభించిన అదృష్టం.



Sk. Mahammadi,

II B.Sc.

غزل - (مرزا اسداللہ خان غالب)

کوئی ویرانی سی ویرانی ہے
دشت کو دیکھ کے گھر یاد آیا

تشریح

اس شعر کے کئی معنی ہیں - پہلا مطلب یہ کہ دشت کی ویرانی کو دیکھ کے گھر یاد آیا کہ وہ بھی ایسا ہی اجاڑ تھا - دوسرا مطلب یہ ہے کہ عشق نے دشت بیابی کرائی اور اس ویرانی کو دیکھ کر خیال آیا کہ عشق کیا ہے کیوں کر آباد گھر کو چھوڑ کے ویرانے میں آنا پڑا - تیسرا مطلب یہ کہ یہ ویرانی تو کچھ بھی نہیں ہے اصل ویرانی تو میرے کے گھر کی ہے جو محبوب کے نہ آنے سے میرا گھر سنسان اور اجاڑ دکھائی دیتا ہے - تہہ داری شعر میں گہرائی پیدا کرتی ہے - غالب کی شاعری کی یہ خاص پہچان ہے -

Sk. mohammadi
Reg: 22302034
class: 2nd BSc

# బంజారా కొలుపులు

యం. మధుబాల

I B. Com (CA)

కొలుపులు అనేది మా బంజారా తెగకు సంబంధించిన ఒక సంస్కృతి, సంప్రదాయం మరియు ఆచారం. కొలుపులు అనేది మాలో ఒక ఇంటి పేరుకే మాత్రం సంబంధించినది కాదు మా బంజారా తెగ మొత్తానికీ సంబంధించినది.

తుల్జా భవాని మా కులదేవత. ఈ అమ్మవారు మా పూర్వీకుల నుంచి పూజలు అందుకుంటూ వస్తున్నారు. ఈ అమ్మవారికి కొలుపులు చేయడం అనేది మేము తరతరాలుగా పాటిస్తున్న ఆచారం. ఈ కొలుపులు అనేది మూడు సంవత్సరాలకు ఒకసారి లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎంతో సంతోషంగా చేస్తాము. మా తెగకు సంబంధించిన ఒక ప్రత్యేక డ్రెస్ అనేది ఉంటుంది.

కొలుపులకు కావలసిన పరికరాలు నిమ్మకాయలు, పూలు, కాయలు, సాంబ్రాణి, అరటికాయలు, కొరడా, బొగ్గు, పసుపు, కుంకుమ, గాజులు, పూలు, జాకెట్ ముక్కలు, కొబ్బరికాయలు.

## మా తెగలో పూజలు అందుకునే అమ్మవార్లు:

మా తెగలో ఏడుగురు అక్కాచెల్లెళ్ళు ఉంటారు. 1. తుల్జా భవాని 2 అంకాలమ్మవారు 3 కంకాళీ 4 మధుమతి 5 మాత్రాళీ 6. సత్తెమ్మ తల్లి 7 దొలంగాళ్ అమ్మవారు ఉంటారు

## పూజ చేసే విధానం

అమ్మవారిని వెండితో చేయిస్తారు, మన రూపాయి నాణెం కంటే పెద్దగా ఉంటుంది. ఆ నాణెంపై అమ్మవారి రూపం అనేది ఉంటుంది ఇంకా డబ్బులు బాగా ఉన్నవారు అమ్మవారి విగ్రహాన్ని వెండితో అర కేజీ, లేదా కేజీ వెండితో వారి యొక్క స్థాయిని బట్టి చేయించుకుంటారు. ఆ అమ్మవారిని ఒక ట్రంకు పెట్టెలో పెడతారు. ఆ తర్వాత ఆ పెట్టెలో ఉన్న అమ్మవారిని పెద్దలు తీసుకొని బంగారు నీళ్లతో అమ్మవారికి స్నానం చేయిస్తారు ఆ తర్వాత ఊరి బయటకు ఆ అమ్మవారిని మగవాళ్ళు తీసుకొస్తారు.

తర్వాత మన ఇంటి నుంచి మన అమ్మాయికి మా ఆచారం అయిన దుస్తులను వేస్తారు దీనిని మా భాషలో పేటియా, కాళీ, టుకిరి అంటారు దీనికి అర్థం పేటియా అంటే లంగా అని, కాళీ అంటే జాకెట్ అని, తూకిరి అంటే మొహంపై వేసుకునే ఓణి అని అంటారు. ఈ దుస్తులను ప్రత్యేకంగా చేయిస్తారు ఆ తరువాత ఆ డ్రెస్ ను అమ్మవారి దగ్గర పెట్టి దండం పెట్టుకున్న తర్వాత ఆ బట్టలను అమ్మాయికి ధరింప చేస్తారు కాళ్లకు గజ్జెలు కడతారు, అమ్మాయికి చేతినిండా గాజులు వేసి, కాళ్లకు పారాణిని పెట్టి, ఆ తరువాత ఆ అమ్మాయి తలలో పువ్వులు పెడతారు.

ఒక ఇత్తడి పల్లెంలో పూలు, పండ్లు, పసుపు, కుంకుమ తాంబూలం పెడతారు. ఆ పళ్ళేన్ని ఆ అలంకరించిన అమ్మాయి చేతికి ఇస్తారు. ఇంకో పళ్ళెంలో వెండి చెంబులో నిండా నీళ్లు, పసుపు నీళ్లు, కుంకుమ, పసుపు, నిమ్మకాయలు, పారాణి పెట్టి ఆ అమ్మాయి పక్కన ఇంకో అమ్మాయికి ఇస్తారు. డప్పులు కొట్టేవారు అందరూ ఇంటిలో నుంచి ఊరి బయట ఉన్న అమ్మవారిని ఇంటికి తీసుకురావడం కోసం ఊరేగింపుగా వెళ్తారు.

వాళ్లు అలా డప్పులు కొట్టుకుంటూ అమ్మవారి దగ్గరకు వెళ్తారు అక్కడ ఉన్న అమ్మవారిని ఆ అమ్మాయి తీసుకువెళ్లిన ఇత్తడి పల్లెలో పెడతారు ఇది కేవలం పెళ్లి కాకుండా ఉన్న కన్నెపిల్లలు మాత్రమే ఆ అమ్మవారిని మోసుకొని రావాలి.

మా ఊరి చివర నుంచి మా ఇంటి వరకు కూడా నీళ్లు పెట్టి అమ్మాయి కాళ్ళను కడుగుతూ వస్తారు అక్కడి నుంచి ఇంటికి సాంబ్రాణి పొగతో నిమ్మకాయలతో పసుపు కుంకుమతో ఆ అమ్మాయి కాళ్ళను కడుగుతూ వస్తారు. ఇది కచ్చితంగా మూడు గంటలకు మాత్రమే దీనిని చేస్తారు అమ్మాయిని సంబరంగా ఇంటికి తీసుకువస్తారు అమ్మాయిని కూర్చోబెట్టడం కోసం మూడు కొత్త దుప్పట్లతో ఒక గుడారంలా చేస్తారు అందులో ఒక పీట పెట్టి అమ్మవారిని కూర్చో పెడతారు. తర్వాత జత మేకలను కోస్తారు కచ్చితంగా మాత్రం రెండు మేకలను కోస్తారు బాగా డబ్బు ఉన్న వాళ్లయితే ఇష్టం. ఆ తర్వాత బెల్లం అన్నం వండి ఏడు ముద్దలుగా చేసి ఆ ఏడు ముద్దలు ఇంకా మేకలో ఉండే ఒక్కొక్క భాగాన్ని ఉడకబెట్టి ఆ బెల్లం అన్నంలో పెట్టి అమ్మవారికి నైవేద్యంగా పెడతారు ఈ పూజలు మొత్తం చేయడానికి ఒక పూజారి ఉంటారు. అతనిని మా భాషలో భగత్ అని అంటారు.

ఇదంతా చేసిన తర్వాత ఊరి మొత్తానికి భోజనాలు పెడతారు. ఆ అమ్మవారిని దర్శించడానికి వచ్చినవారు జత కొబ్బరికాయలు, కుంకుమ, పసుపు, పూలు, గాజులు ఈ ఐదు వస్తువులను అమ్మవారి కోసం తీసుకువస్తారు మేకను కోసిన తర్వాత మేక తల కాళ్ళు ఎన్ని మేకలనుకొస్తే అన్ని మేకల తలలు మరియు కాళ్లు మాత్రం అమ్మవారి దగ్గర మాత్రమే ఉంచుతారు. దానిని వారు వండరు.

అందరూ భోజనం చేసిన తర్వాత సంతోషంగా డాన్సులు వేస్తారు ఇంకా ఆ రాత్రి మొత్తం కూడా జాగారం చేస్తారు స్టీల్ పళ్లెంతో శబ్దాలు చేస్తూ మా భాషలో పాటలు పాడుతూ ఆ రాత్రి అంతా కూడా జాగారం చేస్తారు కొలుపులు అనేవి మాలో మంగళవారం మాత్రమే చేస్తారు. ఆ రాత్రి అయిపోయిన తర్వాత అమ్మవారి దగ్గర పెట్టిన ఆ నైవేద్యమును పెళ్లి అయి ఇంకా సంతానం లేని ఆడవాళ్లకు ఇస్తారు. ఒక బెల్లం అన్నం ముద్ద మాంసం ఒక నిమ్మకాయ పసుపు కుంకుమ ఈ ఐదు వస్తువులు వాళ్ళకి ఇస్తారు. ఎందుకంటే మళ్లీ వచ్చే కొలుపులకు వారికి పిల్లలు పుడతారని నమ్మకంతో చేస్తారు కానీ నిజంగానే మళ్లీ వచ్చే కొలుపులకు వాళ్ళకి పుల్లలు పుడతారు ఇదంతా అయిపోయిన తర్వాత మళ్లీ పూజ చేసి ఆ పెట్టెలో ఆ అమ్మవారిని పెట్టి పైన పెట్టేస్తారు మళ్ళీ సంవత్సరానికి మాత్రమే ఆ పెట్టెను తీస్తారు.

కొలుపులు అనేది కొలుపుల సమయంలో కాకుండా మన ఇంట్లో ఉండే అబ్బాయిల పెళ్లికి ఖచ్చితంగా పెళ్లికి ఒక రోజు ముందు కొలుపులు చేసి ఆ తర్వాత పెళ్లి చేస్తారు మన గృహప్రవేశానికి కూడా ఖచ్చితంగా కొలుపులను చేస్తారు.

ఈ అమ్మవారు ఎవరి దగ్గర ఉండాలి మీ అమ్మవారు అనేది మన ఇంట్లో ఉంటే చిన్న కొడుకు దగ్గర మాత్రమే ఉండాలి ఒకవేళ మన ఇంట్లో అసలు కొడుకులే లేకపోతే మన బాబాయ్ అంటే నాన్న వాళ్ళ తమ్ముడు దగ్గర ఈ అమ్మవారు ఉంటారు మా బంజారా కులంలో ఒక్కో ఇంటికి ఒక్కో రకమైన అమ్మవారు ఉంటారు.



# తొలివలపు

ఎస్తేర్ రాణి

II B.A., (FE)

నా కన్ను చూసిన తొలి రూపం తను

నా పెదవి పలికిన తొలి పదం తను

నా హృదయ ఆలాపన తను

నేను తాకలేని స్పర్శ తను

నన్ను దాటిపోయిన నీడ తను

నా జీవితంలో సగభాగం తను

నేను రాయలేని కవిత్వం తను

నా కవితకు ప్రాణం తను

నెమ్మదిగా ఉన్న మనసులో అలజడి రేపే ప్రేమే తను

ప్రపంచాన్నే మైమరిపించే సొగసైన రూపం తను

నేను పొందలేని ప్రేమ తను

తనని పొందలేక ఆగిపోయిన ప్రేమ నేను

రెండు మనసుల మధ్య వారధి తను

నా మనసుని గెలుచుకున్న యువరాణి తను

చందమామ లాంటి తన కళ్ళు

కారడవి లాంటి తన కురులు

గులాబీ రేకుల లాంటి తన పెదవులు

కిందికి దుమికే జలపాతం లాంటి తన సొగసు

తను నడుస్తున్నప్పుడు తన కాలి అందెల చప్పుడు

నా హృదయంలో లేపాయి అలజడులు

తనని చూస్తూ మైమరిచిపోయిన క్షణాలు ఎన్నో

మాట్లాడాలని పెదాల చాటున ఆగిపోయిన మాటలు ఎన్నో

అలజడి రేగిన మదిలో ఆపలేని ఆలోచన తను

నిద్రలో వచ్చే తొలి మెలకువ తను

సముద్రం నేను అయితే, ఎంత దూరం అయినా వెళ్లి తిరిగి వచ్చే అల తను

చిటికెన వేలు పట్టుకొని ఏడు అడుగులు వేసే బంధం తను

ఎల్లలు దాటిన ప్రేమకై పరితపించే మనసు నాది

దూరంగా ఉన్న దగ్గరగా అనిపించే అందమైన అనుభూతి తను

అందమైన లోకంలో అందాన్ని అలలాడించే అందం తను

మత్తుని మించిన గమ్మత్తు తను

తన పరిచయం ఓ వరం

కదిలిస్తే పువ్వులు కూడా నవ్వుతాయని

వినగలిగితే గాలి కూడా ఊసులు చెప్పగలదని నేర్పింది నీ పరిచయం

బ్రతుకే భారమైనప్పుడు నా మదిలో చిగురించిన ఆశ నువ్వు

కల్మషం లేని నీ ప్రేమకి నా హృదయం ఏనాడో దాసోహం

ఆకాశం అంతా తెల్లని కాగితం అయితే

సముద్రమంత సిరా అయితే

నా నీపై ప్రేమని వర్ణించుట అసాధ్యం.

వర్ణించలేనిది నా ప్రేమ, వివరించడం నా తరమా……



# పల్లెటూరు

బి. అఖిలాండేశ్వరి

II B.A. (FE)

అనగనగా ఓ గ్రామం, అందమైన చెట్లు, పచ్చని పంట పొలాలు, ఎటు చూసినా పచ్చదనం.... రకరకాల పక్షులు ప్రతి ఉదయం తెల్లవారుతూ ఉండగా మసక మసక వెలుతురులో చేసే కిలకిలా రావాలు మనసుకు ఆనందాన్ని ఇస్తాయి. అవి మనతో ఏదో మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. తెల్లవారుతున్నప్పుడు ఒక తెరలా పొగ మంచు ఆ సమయంలో మార్గం మధ్యలో నడుస్తూ ఉంటే చుట్టూ ప్రకృతి మార్గం పక్కన గలగల మంటూ పారే కాలువ చుట్టూ పచ్చని పొలాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది అటువంటి ప్రకృతిలో మనం నడుస్తుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుంది.


కోడికూతలు నిద్రించే మనుషులను మేల్కొలుపుతాయి. ఆడవారు ఆ సమయంలో నిద్ర లేచి ఇల్లు వాకిళ్లు శుభ్రం చేసి ఇంటి ముందు కల్లాపు చల్లి శుభ్రంగా అందంగా రంగవల్లులు వేస్తారు. తరువాత ఇంటి పని ముగించుకొని అందరూ కలిసి ముచ్చట్లు వేసుకుంటారు అందరితో బాగా మాట్లాడుతారు. పల్లెటూరిలో మనుషులు ఎంతో సంతోషంతో ఆప్యాయంగా ఆనందంతో కలిసి మెలిసి ఉంటారు.

పల్లెటూళ్లు దేశానికి పట్టుగొమ్మలు. పల్లెటూరి జీవితం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది ఇంట్లో ఉన్న తన పిల్లలకు ఆహారం సిద్ధం చేసి వారిని బడికి తయారుచేసి పంపిస్తారు పిల్లలను బడికి పంపించాక మగవారు ఆడవారు అందరూ పొలం పనులకు వెళ్తారు. ఆడుతూ పాడుతూ శ్రమను మరిచిపోయి పొలం పనులు చేసి సంతోషంగా సరదాగా కబుర్లు చెప్పుకుంటూ పనిలో ఆనందాన్ని వెదుక్కుంటారు.మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు అందరూ ఒక దగ్గర కూర్చొని కూరలు, పచ్చళ్లు పంచుకుంటూ, కష్ట సుఖాలను నెమరువేసుకుంటూ, ప్రశాంతతను పొందుతారు.

పొలం పని ముగించుకొని సాయంత్రం ఇంటికి రాగానే మరలా ఇంటి పనులు వంట పనులు చేసుకుంటారు. బడి నుండి వచ్చిన పిల్లలు ఆటలు ఆడుకుంటూ అల్లరి చేస్తారు తినడానికి తినుబండారాల కోసం తల్లిదండ్రులను బతిమాలు కుంటారు చిన్నతనం ఎంతో సంతోషంగా ఏ కల్మషం లేని మనసులతో జీవిస్తూ ఉంటార

పల్లెటూరి పండుగలు ఎంతో బాగా అందరూ కలిసిమెలిసి జరుపుకుంటారు. పురాతన కాలం నుండి వచ్చే పండుగలు సంప్రదాయబద్ధంగా గుర్తుంచుకొని జరుపుతారు. ఊరంతా ఒకే ఇల్లుగా చేసే ఆ హడావిడి అంతాఇంతా కాదు. ఒక ఇంటిలోని తినుబండారాలు ప్రతీ ఇంట్లోకీ వెళతాయి. అందరూ అక్కలూ, బావలూ, అన్నలూ, వదినలూ పెద్దమ్మలూ, పెదనాన్నలూ, బాబాయిలూ, పిన్నమ్మలు, తాతలూ, బామ్మలే......చుట్టరికాలను కలపడంలో, నిలుపుకోవడంలో పల్లెటూరిని మించినవారు లేరు. నిలుపుకోవడంలోనూ వీరిని మించిన వారు లేరు.

బస్సు దిగి ఇంటికి వెళుతుంటే ఎన్ని పలకరింపులో, వాటిలో చెప్పలేనంత ఆప్యాయత పొంగిపొర్లుతుంది. అందుకే ఎంతటి వారైనా పండగొచ్చింది అంటే పల్లెటూరి బాట పడతారు. కానీ ఈ రోజుల్లో ఇంట్లో T.V. లు, చేతిలో సెల్ ఫోన్ లు పల్లెటూరి మనుషులలో ఆధునికతను తీసుకువచ్చి పల్లెటూర్లను మాయం చేస్తున్నాయి అనిపిస్తుంది.



# ఏది శాశ్వతం.....?

కె. అరుణాబాయి

II B. A. (FE)

ఏది శాశ్వతం..... ?
నీ వెనుక ఉన్న డబ్బా.......?
నీ మొకానికి ఉన్న అందమా.......?
నీతో ఉన్న అధికారమా.......?
అసలు నువ్వే ఈ భూమ్మీద శాశ్వతం కాదు.......
ఇవన్నీ నీకు ఎలా శాశ్వతం అవుతాయి.......?
ఒంటరిగా తల్లి గర్భము నుండి వచ్చావు.......
ఒంటరిగానే భూగర్భంలో కలిసిపోతావు.......
ఇది నిజం !



# కూచిపూడి నృత్యం

కె. రీనా
II B. Com (CA)

కూచిపూడి నృత్యం ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రత్యేక నాట్యం. ఇది కృష్ణా జిల్లాకు చెందిన మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో ఆవిర్భవించింది. క్రీస్తు పూర్వము రెండవ శతాబ్దంలో ఈ ప్రాంతంలోని బ్రాహ్మణులు ఈ శాస్త్రీయ నృత్యాన్ని అభ్యసించడంతో దీనికి ఆ పేరు వచ్చింది. ఇది క్రమంగా దక్షిణ భారతదేశం అంతా వ్యాపించి పేరుగాంచింది.

మూడువేల ఏళ్ల క్రితం భరతముని ఈ నాట్యానికి సంబంధించిన వివిధ అంశాలని వివరించారు. అప్పట్లో నాలుగు విధములైన నృత్యం ఉన్నట్లు గోచరిస్తూ ఉంది. వీటిలో దక్షిణ భారతానికి చెందిన ప్రదర్శన కళగా కూచిపూడి ప్రసిద్ధిగాంచింది. క్రీస్తు పూర్వము రెండవ శతాబ్దంలో శాతవాహనులు ఈ కళకు గొప్ప ఆరాధకులుగా ప్రసిద్ధిగాంచారు. దశాబ్దాలుగా ఈ నాట్య ప్రదర్శనలు వైష్ణవారాధనకి అంకితమైనాయి అందుకే ఈ రూపాన్ని భాగవతమేళా నాటకం అంటారు.

అప్పట్లో అత్యంత పవిత్ర దేవాలయమైన ఆంధ్ర విష్ణు దేవాలయం ఆవరణలో లభ్యమైన శాసనాల ప్రకారం దాదాపుగా 300 మంది దేవదాసీలు రాజమర్యాదలు అందుకునేవారు. ఇక్కడ లభ్యమైన శిల్పాలు కూడా ఆ నృత్య కళాకారిణుల దైవ పూజగా భావించే అపురూప భంగిమలు కనిపిస్తాయి. చాలా కాలం వరకు కూచిపూడి నృత్యం దేవాలయాలలో ప్రదర్శింపబడేది. నేటి సాంప్రదాయం ప్రకారం పూర్వం బ్రాహ్మణ కులానికి చెందిన మగవారే కూచిపూడి నృత్యాన్ని చేసేవారు అందుకే వీరికి కూచిపూడి భాగవతులు అనే పేరు వచ్చింది.

15వ శతాబ్దంలో సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యాన్ని అభివృద్ధి చేసి పరిపుష్టం కావించారు అతని అనుచరులైన బ్రాహ్మణులు కూచిపూడిలో స్థిరపడి ఈ నాట్యాన్ని అభ్యసించడంతో ఆ ఊరి పేరే ఈ నాట్యానికి సిద్ధించింది వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా

కృష్ణమూర్తి, తాడేపల్లి పేరయ్య, భాగవతుల మిస్సయ్య వంటి కూచిపూడి నృత్య కళాకారులు దీనిని విస్తరించి సంస్కరించారు. ఇది భరతుని నాట్య శాస్త్రాన్ని అనుసరిస్తుంది. 1500 నాటికి కూచిపూడి భాగవతులు దక్షిణ భారతదేశంలో సుప్రఖ్యాతులైనట్లు 'మంచుపల్లి' 'కైఫీయత్తు' లో ప్రస్తావించిన కొన్ని విషయాల వల్ల తెలుస్తుంది.

1569 మధ్యకాలంలో విజయనగర చక్రవర్తిగా పరిపాలించిన వీర నరసింహరాయలు ఎదుట కూచిపూడి భాగవతులు ప్రదర్శన చేస్తూ సమ్మెట గురవరాజు అనే సామంతుడు తన పాలనలోని స్త్రీల పట్ల ధన సంపాదన కోసం చేస్తున్న అసభ్యమైన నాట్యాలు ప్రదర్శనలు ఇచ్చారని దానిలోని వాస్తవాన్ని పరిశీలించి రాయలు సామంతుని ఓడించి పట్టి మరణశిక్ష విధించి వధించారని 'కైఫీయత్తు' తెలుపుతోంది.

చురుగ్గా లయబద్ధంగా కదిలే పాదాలు శిల్ప సదృశ్యమైన దేహ భంగిమలు, హస్తాలు కళ్ళతో చేసే కదలికలు, ముఖంలో చూపించే భావాలు ముఖాభినయంతో కూచిపూడి నృత్య కళాకారులు సాత్వికాభినయం భావాభినయం చేయటంలో ఉద్దండులు. నృత్యకారులు ధరించే ఆభరణాలు తేలికగా ఉండే బూరుగు అనబడే చెక్కతో తయారు చేస్తారు.

తరంగానికి చేసే గాత్రాన్ని కృష్ణ భగవానుని జీవిత ఘట్టాన్ని క్రీడీకరించే కృష్ణ లీలా తరంగిణి అంటారు. గర్విష్టి సత్యభామ కృష్ణ భగవానుని పాత్రలు ఉంటాయి. సత్యభామ పాత్ర ప్రేమలోని వివిధ పార్శ్వాలను అభినయిస్తుంది కృష్ణుడికి దూరమైన సమయంలో విరహ వేదనని అనుభవిస్తూ తాము కలిసి ఉన్నప్పుడు ఎంత సంతోషంగా ఉన్నారో గుర్తుతెచ్చుకుంటూ అతన్ని గూర్చి కాంక్షిస్తుంది కృష్ణునికి రాయబారం పంపడంతో ఇద్దరూ కలిసి కథని సుఖాంతం చేస్తారు.

కృష్ణ లీలా తరంగంలో ఒక గోపిక కృష్ణుని కలవడానికి ఆహ్వానిస్తుంది ఈ పాత్రలో ఒక స్త్రీ పురుషున్ని ముగ్ధున్ని చేసే ప్రయత్నంలోనే హావభావాలను ప్రదర్శించే ఆస్కారం ఉంది. ఒక ఇత్తడి పళ్లెంపై పాదాల నుంచి రెండు చేతుల్లోనూ వెలిగించిన దీపాలని ఉంచి శిరస్సుపై నీరు నింపిన ఒక పాత్ర నుంచి నాట్యం చేయడాన్ని తరంగం అంటారు. కూచిపూడి

భరతనాట్యానికి దగ్గరగా ఉంటుంది ఒకే పాత్ర గల నృత్యాల గాత్రాలతో స్వరం థిల్లానులు ఉంటాయి. అదే నృత్యం. అయితే భక్తుడు దైవంలో ఏకమై కాంక్షను తెలియజేసే సాహిత్యం ఉంటుంది శైలిలో భరతనాట్యంతో పోల్చినప్పుడు గల బేదాలలో పాటు కూచిపూడి కి ప్రత్యేక నాట్య రీతులు ఉన్నాయి.

కూచిపూడి అనేది నాట్య నాటక ప్రదర్శన దాని మూలాలు ప్రాచీన హిందూ సంస్కృత నాట్య శాస్త్రంలో ఉన్నాయి ఇది భారతదేశంలోని అన్ని ప్రధాన శాస్త్రీయ నృత్యాల వలె భారతీయ దేవాలయాలు మరియు ఆధ్యాత్మిక విశ్వాసాలకు సంబంధించిన మతపరమైన కలగా అభివృద్ధి చెందింది. భారమైన బాధ్యతలను మోస్తున్నప్పుడు నీటితో నిండిన కుండకు ప్రతీక. మనం ఈ భూమికి కట్టుబడి ఉన్నాము పాదాల కింద ఉన్న ఇత్తడి పలక ద్వారా లయలతో నర్తకులు కుండను ఎలా బ్యాలెన్స్ చేస్తారో అదే విధంగా వారి జీవితం కూడా బాధ్యతలను సమతుల్యం చేసుకోవాలని కూచిపూడి నాట్యకారులు పలక మీద నృత్యం చేస్తారు.



# నక్క కుక్క

కె. సాయి సుధ

III B.Sc (MPCS)

ఒకరోజు నక్క ఆహారం కోసం ఊర్లోకి వచ్చింది. ఏమీ దొరక్క నిరాశతో వెళ్తూ ఉండగా దానికి ఓ కుక్క ఎదురొచ్చింది అది బాగా బలిసి ఉండడమే కాకుండా, మెడలో బెల్టు గొలుసుతో అందంగా ఉంది. దానిని చూసి 'ఏంటి కుక్క బావ మంచిగా ఉన్నట్టున్నావ్' అని పలకరించింది నక్క.

'అవును నక్క బావ నన్ను ఒకరు పెంచుకుంటున్నారు రోజు మంచి ఆహారం పెట్టడమే కాకుండా నన్ను చాలా బాగా చూసుకుంటాడు మా యజమాని. నాకు తినడానికి పళ్ళు, పాలు, రొట్టెలు, మాంసం అన్ని ఇస్తాడు. అంతేకాదు మా యజమాని బోలెడు కోళ్ళను పెంచుతాడు వాటిని ఎవరు ఎత్తుకుపోకుండా నేను కాపలా కాస్తాను' అని గర్వంగా చెప్పింది.

అది విన్న నక్కకు దుర్బుద్ధి పుట్టింది 'కుక్క బావ! అడవిలో ఆహారం దొరక్క చనిపోయేలా ఉన్నాను నన్ను నీతో పాటు తీసుకెళ్ళు' అంది 'నీకు పెట్టిన ఆహారంలో కొంచెం నాకు ఇవ్వు, కొన్ని రోజులు నీ దగ్గర ఉండి ఎవరికి కనిపించకుండా వెళ్ళిపోతాను' అని బతిమాలింది.

ఆ మాటలు విన్న కుక్క జాలిపడి నక్కను ఇంటికి తీసుకెళ్లింది. కొన్ని రోజులు నిజాయితీగా నటించిన నక్క ఒకరోజు రాత్రి అందరూ పడుకున్నప్పుడు కోళ్లను తినేసి ఎముకలను కుక్క దగ్గర పడేసి వెళ్లిపోయింది. తెల్లారి లేచి చూసిన యజమాని కుక్కే ఇంత పని చేసిందని దాన్ని తన్ని తరిమేశాడు.

నీతి: చెడ్డ వాళ్లతో స్నేహం ఎప్పటికైనా ప్రమాదం.

# అన్నీ నీవే.....

బి. దేవీశ్రీ

III B. Sc (MSCS)

అన్నీ నీవే, అంతా నీవే

ఏమీ కానిది నీవే, శూన్యము నీవే

ఓంకారము నీవే, ఉన్నది నీవే, లేనిది నీవే

అంతులేని అనంతము నీవే

సూక్ష్మంలో మోక్షము నీవే,

మౌనము నీవే, ప్రతి అణువులోని ధ్వని నీవే

విశ్వమంతా ఉండేది నీవే, ఇల్లు లేని వాడివి నీవే,

సంసారివి నీవే, వైరాగివి నీవే

సదాశివుడివి నీవే, సదా తోడుండేది నీవే



# కనువిప్పు

భద్రకాళి

III B.A (SHT)

అనగనగా ఒక ఊరిలో  భార్యాభర్తలు ఉన్నారు. కొన్నాళ్ళకు వాళ్ళకి ఒక అమ్మాయి పుట్టింది. ఆమె పేరు కమల. వాళ్ళ అమ్మ పేరు జ్యోతి, నాన్న పేరు రవి. చాలా అందంగా ఉంటుంది కమల.  కమల జ్యోతి రవి లకు ఒక్కగానొక్క ముద్దుల కూతురు కావడంతో ముద్దుగా గారాబంగా చూసుకునే వాళ్ళు. ఆ ముచ్చటైన ఈ కుటుంబంలో ఒక చిన్న అలజడి చెలరేగింది, రవి అనారోగ్యం పాలయ్యారు.  కొన్ని రోజులు తర్వాత కమల వాళ్ళ నాన్న రవి చనిపోయారు.

కమలని వాళ్ళ అమ్మ చాలా బాగా చూసుకునేది. వాళ్ళ నాన్న చనిపోయాక బరువు బాధ్యతలన్నీ కమలా వాళ్ళ అమ్మ జ్యోతి మీద పడ్డాయి. అయినా కమలని మంచి స్కూల్లో జాయిన్ చేసి కమలను బాగా చదువుకోమని చెబుతుంది. నువ్వు చదువు ఎలా చదువుతావో గాని చదువుకొని మాకు మాత్రం చెడ్డ పేరు తీసుకురామాకు అని చెబుతుంది. కమల రోజు స్కూల్ కి వెళ్లి బాగా చదువుకుంటుంది.

చాలా బాగా చదివేది కమల. తన తల్లి కష్టాన్ని అర్థం చేసుకుంది. ఆమెను సుఖంగా చూసుకోవాలి అనేది కమల లక్ష్యం. బాధ్యతగా వ్యవహరించేది. జ్యోతి కూడా కూతురుకు తన కష్టాన్ని తెలియనీయ కూడదని ఆమె ఏమి అడిగినా కాదనకుండా ఇచ్చేది.  డబ్బులు అయిపోతాయని జ్యోతికి ఆరోగ్యం బాగోకపోయినా చూపించుకునేది కాదు.  జ్యోతి తన కూతురు కోసం డబ్బు దాచేది. కూతురు అంటే అంత ఇష్టం, అంత ప్రేమ.

ఒకరోజు కమల కాలేజీకి వెళ్తే అక్కడ రాము అనే అబ్బాయి కమలకి నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని చెప్పాడు, తరువాత ఆమె వెనకాల తిరగడం మొదలుపెట్టాడు.  కమల అతన్ని పట్టించుకోనేది కాదు.  ఒకరోజు కమల ఇంటికి వెళ్తుంటే తనని ప్రేమిస్తున్న అని

చెప్పిన రాము, మళ్ళీ దగ్గరికి వెళ్లి నువ్వు నాకు ఈరోజు ఫోన్ చేయకపోతే నేను చచ్చిపోతాను అని బెదిరించాడు.

రాము అలా అనేసరికి కమలకి భయం వేసి ఆరోజు ఫోన్ చేసి మాట్లాడింది. ఆ తరువాత వాళ్ళు తరచుగా మాట్లాడుకోవడటం మొదలుపెట్టారు. చివరికి ప్రతీ రోజూ రాముతో మాట్లాడకుండా ఉండలేని పరిస్థితికి కమల చేరుకుంది. ఈ విషయం జ్యోతి గమనించింది. మందలించింది. కమల జ్యోతిని నిర్లక్ష్యం చేస్తుంది. జ్యోతి ఎంత చెప్పినా వినిపించుకో లేదు. కాలేజీకి వెళ్లకుండా బయట సినిమాలకు శికార్లకు  వెళుతుంది. పరిస్థితి చేజారుతోంది.

ఒకరోజు కళాశాల యాజమాన్యం కమల ప్రవర్తన గురించి జ్యోతికి చెప్పారు.  జ్యోతి కమలని తిట్టింది.  తరువాత కమల ఆ రోజు రాముకి వాళ్ళమ్మ తిట్టింది అని చెప్పింది.  కమల రాముకు మాయ మాటలు చెప్పి కమలను 'మీ ఇంట్లో నుండి నువ్వు నా దగ్గరికిరా మనం ఎక్కడికో చోటికి వెళ్ళిపోదాం' అని చెప్పాడు.  కమల ఆ మాటలు నమ్మి వాళ్ళ అమ్మకి చెప్పకుండా వెళ్ళిపోయింది. వెళ్లేటప్పుడు కమల కోసం వాళ్ళమ్మ దాచిన డబ్బులు బంగారం మొత్తం తీసుకొని వెళ్ళిపోతుంది.

జ్యోతి తెల్లవారు జామున లేసి, నిన్న తిట్టిన కూతుర్ని బుజ్జగిద్దాం అని కమల మంచం దగ్గరకు వెళ్తుంది, అక్కడ కమల ఉండదు. కమల బట్టలు ఏమీ ఉండవు ఇంట్లో డబ్బులు బంగారం మొత్తం తీసుకొని వెళ్ళిపోయిందని గ్రహిస్తుంది, భయం వేసి వెళ్లి పోలీసులకు కంప్లయింట్ చేసింది.  తరువాత పోలీసులు మొత్తం వెతుకుతారు, ఆమె దొరకదు.

కొంతకాలం తరువాత  నడిరోడ్డు మీద అనారోగ్యంతో స్పృహ లేకుండా ఒక స్త్రీ పడి ఉండటాన్ని కొంతమంది చూసి, పోలీసులకు చెబుతారు. వెంటనే హాస్పిటల్ లో అడ్మిట్ చేసి కొద్దిగా కోలుకున్నాక తన వివరాలు అడిగి తెలుసుకుంటారు. "మా అమ్మ తిట్టింది అని నన్ను ఇష్టపడిన రాము కోసం వెళ్ళిపోయాను, నా వెంట డబ్బు బంగారం మొత్తం తీసుకెళ్ళాను. మేము ఇద్దరం కలిసి కొంతకాలం తిరిగాము.  నా దగ్గర డబ్బు బంగారం ఎప్పుడూ అయిపోయాయో అప్పుడు నన్ను ఛీదరించుకోవడం మొదలుపెట్టాడు. ఒకరోజు తనకి

డబ్బులు అవసరం అని నన్ను వ్యభిచార గృహానికి అమ్మి డబ్బులు తీసుకొని వెళ్ళాడు రాము. వాళ్లు నన్ను బాగా వాడుకొని నాకు జబ్బు చేస్తే, నేను ఇంకా దేనికి పనికిరానని నిర్ధారించుకొని ఇక్కడ పడేసి వెళ్లిపోయారు" అని చెప్పింది కమల.

ఆమె కథ విన్న పోలీసులు అడ్రస్ చెప్పమని అడిగారు. "నేను ఇంటికి వెళ్తే మా అమ్మ నన్ను చూసి తట్టుకోలేదు, ఆమెకి నేను అన్యాయం చేసి వచ్చాను, ఏ మొహం పెట్టుకొని ఆమెను చూడాలి, అయినా ఇంటికి మా అమ్మ రానివ్వదు" అని చెబుతుంది.

అయినా ఆ పోలీసులు బలవంతంగా ఆమెను వాళ్ళ ఊరికి తీసుకెళతారు. కమలను గుర్తుపట్టిన ఊరి వాళ్ళు చీదరించుకుంటారు. తలవంచుకొని నెమ్మదిగా ఇంటి వద్దకు చేరుకుంది. కూతురు ఎప్పటికైనా తిరిగి వస్తుందన్న ఆశతో చిక్కి శల్యమై కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకొని ఎదురు చూస్తున్న జ్యోతి, కమల వస్తుంటే చూసి కమల దగ్గరకు వెళ్లి గుండెలకి హత్తుకుని నన్ను ఎందుకు వదిలి వెళ్ళిపోయావు అని ఏడుస్తుంది.

"నాకు చెబితే నేను పెళ్లి చేసేదాన్నిగా, కని పెంచిన నన్ను కాదని, ఎందుకు తనని నమ్మి వెళ్లిపోయావ్" అని ఏడ్చింది. ఇప్పటికైనా నువ్వు నా దగ్గరకు వచ్చావు అది చాలు అని కూతుర్ని చేయిపట్టుకొని ఇంట్లోకి తీసుకెళుతుంది.

ఒకటి గుర్తుపెట్టుకోండి జీవితంలో మన తల్లిదండ్రుల కన్నా ఎవరు గొప్ప వాళ్ళు ఉండరు. మన మంచి కోరుకునేది మన తల్లిదండ్రులు, మన గురువులు వాళ్లను మించిన దేవుళ్ళు ఎవరు ఉండరు.



(Language & Literature : The e - Magazine)

# "Your Opinion on this issue Please"

# GOVT. COLLEGE FOR WOMEN (A)
# GUNTUR, A.P.

## LITERARY FORUM

A Platform for Nurturing and Showcasing Literary Talent

# LaLit

YEAR: 2024 Quarter: 2 (April-June) Vol: 2 ISSUE: 6

